నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30.5°
కనిష్ఠం 14.4°

నిజామాబాద్

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntnizamabad.com పేజీలు : 20


- ఊరూరా సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకాలు
- 24 గంటల ఉచిత విద్యుత్తుపై హర్షం
- జిల్లా వ్యాప్తంగా మిన్నంటిన సంబురాలు

లోపలి పేజీల్లో



24 గంటల కరెంటుతో

కర్షకుల్లో హర్షం



సాలూర సబ్ స్టేషన్ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మూడున్నరేండ్ల క్రితం కొలువుదీరిన తెలంగాణ ప్రభుత్వం.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తోంది. విద్యుత్ కొరతలను అధిగమిస్తూ, మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణ అవతరించబోతుండడంతో అన్నదాతలు, ప్రజలు.. అంతా ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతున్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు కీలకమైన విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం పూర్తిస్థాయిలో గాడిలో పెట్టింది. ఇంతకాలం వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయగా, ఇప్పడిక 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తూ కరువుతీరా కరెంటు ఇస్తున్నది. కొత్త సంవత్సరం క్యాలెండర్ తిరగ్గానే నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభం అయ్యింది. ఇక కొత్త సంవత్సర వేడుకలతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పాలాభిషేక వేడుకలను కూడా సోమవారం రోజంతా ఘనంగా నిర్వహించారు.

- నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి


పాలనపై పట్టు..

- విద్యా, వైద్యం పై ప్రత్యేక నజర్
- డబుల్ బెడ్ రూం, వ్యవసాయం, మిషన్ భగీరథ, ఉపాధి హామీ, హరితహారం పథకాలకు ప్రాధాన్యత
- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

3

కొత్త ఏడాదిలో పాలనపై మరింత పట్టు సాధిస్తూ ప్రాధాన్యతాంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ. రవీందర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రస్థాయిలో జిల్లా అగ్రస్థానంలో నిలిచిందన్నారు. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఉపాధి హామీ, హరితహారం, మిషన్ భగీరథ పథకాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కొత్త ఏడాదిలోకి అడుగిడిన సందర్భంగా జిల్లా పరిపాలనాధికారిగా నిర్దేశించుకున్న లక్ష్యాలు, కొత్త నిర్ణయాలు, అమలు చేయనున్న సంస్కరణలను ఆయన 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్నారు.

-నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి



ఇంటర్వ్యూ

నూతనోత్సాహం

లోపలి పేజీల్లో

ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రాత్రిళ్లు పార్టీలతో జోష్‌గా వేడుకలు నిర్వహించుకున్న జిల్లా వాసులు ఉదయమే ఆలయాల్లో బారులు తీరారు. జిల్లా అధికారులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.



నీలకంఠేశ్వరాలయంలో భక్తుల సందడి..

విషాదం..

- చెట్టు విరిగి పడి బాలుడి మృతి
- ఆలయ ఆవరణలో ప్రదక్షిణలు చేస్తుండగా..
- ఉప్లూర్‌లో బాల రాజేశ్వర స్వామి ఆలయంలో ఘటన

2

మోర్తాడ్‌లో ఇల్లు దగ్ధం


మోర్తాడ్‌లో కాలిపోయిన ఇల్లు

మోర్తాడ్: మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఓ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. మరో రెండు ఇండ్లు పాక్షికంగా కాలి పోయాయి. ఇంట్లో వెలిగించిన దీపాలతో జరిగిందా.. షార్ట్‌సర్క్యూట్ కారణమా అనేది ప్రశ్నార్థకం. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ప్రమాదం జరగడం కారణంగా ఇంట్లో ఉన్న వస్తువులు, నగదు, నగలు అగ్నికి ఆహుతయ్యాయి. కాసర్ల అశోక్, అనంత్‌రావు, ప్రసాద్ అన్నదమ్ములు. ఒకే ఇంట్లోని మూడు పోర్షన్లలో ఉంటారు. మధ్యలో ఉన్న కాసర్ల ప్రసాద్ ఇంట్లో ప్రమాదం జరిగింది. ప్రసాద్ భార్య బట్టలు ఉతకడానికి బయటకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో అనంత్‌రావు, అశోక్ కుటుంబ సభ్యులు కూడా ఇండ్లల్లో లేకపోవడంతో ప్రమాదాన్ని ఎవరూ గుర్తించలేకపోయారు. ప్రసాద్ భార్య ప్రియ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంట్లో ఉన్న ఎల్‌ఈడీ టీవీ, రెండు మొబైల్ ఫోన్లు, బియ్యం, పప్పులు, సామగ్రి, బట్టలు తదితర వస్తువులతో పాటు ఇటీవలే భర్త పంపిన రూ.1.50 లక్షల నగదు, నాలుగు తులాల బంగారం, ఆరు గ్రాముల వెండి కాలి బూడిదయ్యాయి. సిలిండర్ పేలకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆంగ్ల సంవత్సరాదినే ఈ ఘటన జరగడం అందరినీ కలిచివేసింది. విషయం తెలుసుకున్న స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బందితో తమ శకటంతో వచ్చి మంటలను ఆర్పివేశారు. దీంతో పక్కన ఉన్న ఇండ్లకు ప్రమాదం తప్పింది. వీఆర్వో మాణిక్యం పంచనామా నిర్వహించారు.

కాలువలో పడి ఒకరు మృతి

నందిపేట్: మండలంలోని బజార్ కొత్తూర్ గ్రామానికి చెందిన కుంటాల గోపి (46) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతిచెందినట్లు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. కుంటాల గోపి వృత్తిరీత్యా రజకుడు. చాలా కాలంగా మూర్ఛవ్యాధితో బాధపడుతున్నాడు. అయితే ఎప్పటిలాగే సోమవారం గ్రామ సమీపంలో ఉన్న నిజాంసాగర్ కాలువలోకి బట్టలు ఉతకడానికి వెళ్లాడు. బట్టలు ఉతుకుతుండగా మూర్ఛ రావడంతో నీటిలో పడిపోయి మృతిచెందాడు. కాలువ నీటిలో బోర్లా పడిపోయి ఉండడంతో గమనించిన గ్రామస్తులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. వారు వెళ్లి చూడగా గోపి అప్పటికే మృతి చెందాడు. ఆయన భార్య కుంటాల గంగామణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై వివరించారు.

కలప స్వాధీనం

ఇందల్వాయి : హోన్నాజీపేట్ అటవీ ప్రాంతం నుంచి ఆదివారం రాత్రి సమీప తండాకు చెందిన రెడ్యా, లాక్యా అక్రమంగా 50 టేకు దుంగలను తరలిస్తున్నారనే సమాచారంతో రేంజ్ అధికారి సుభాష్ చంద్ర దాడులు నిర్వహించి టేకు దుండలను స్వాధీనం చేసుకుని రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఇసుక, మొరం, చెట్లు తరలిస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు.

ఆలయంలో ప్రదక్షిణలు చేస్తూ

అనంత లోకాలకు..

- ఆలయంలో చెట్టు విరిగి పడి బాలుడి మృతి
- ఆంగ్ల సంవత్సరాదిన విషాదం


మణికంఠ (ఫైల్)


ఘటనా స్థలంలో మణికంఠ మృతదేహం

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : చెట్టు విరిగి పడి బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని ఉప్లూర్‌లో శ్రీ బాల రాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. మండల కేంద్రమైన కమ్మర్‌పల్లికి చెందిన బాలుడు పోతన్కర్ మణికంఠ ఆంగ్ల సంవత్సరాదిన ఇలా మృతి చెందడంతో వారి కుటుంబంలో విషాదం నిండింది. వివరాలు ఇలా ఉన్నాయి. కమ్మర్‌పల్లికి చెందిన పోతన్కర్ రాము-రాణి దంపతుల చిన్న కుమారుడు మణికంఠ (13) హైదరాబాద్‌లోని కేకేఆర్ గౌతమి స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవులకు ఇంటికి వచ్చాడు. ఆదివారం రాత్రి ఇంట్లో ఆంగ్ల సంవత్సరాది సంబురాలు జరుపుకున్నాడు. సోమవారం ఉదయం దేవుడికి అభిషేకం చేయించడానికి తల్లి రాణి తన ఇద్దరు కుమారులు రాహుల్, మణికంఠను తాము తరుచూ వెళ్లే ఉప్లూర్ బాల రాజేశ్వర స్వామి ఆలయానికి తీసుకెళ్లింది. తల్లి, కొడుకులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సరిగ్గా ఈ సమయంలోనే ఆలయ ఆవరణలో దక్షిణం వైపు ఉన్న కొబ్బరి చెట్టు కాండంతో సహా విరిగిపోయి బాలుడు మణికంఠపై పడింది. దీంతో మణికంఠ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. చెట్టు విరిగి పడిన వాలును బట్టి అప్పటికే ఆలయంలో ఉన్న మరికొందరు భక్తులపై పడేదని తెలుస్తోంది. కానీ ఆ స్థలంలో ఆ సమయానికి భక్తులు లేకపోవడంతో భారీ ప్రాణ నష్టం తప్పింది. భక్తిపారవశ్యంతో ప్రదక్షిణలు చేస్తుండగా మణికంఠను మృత్యువు చెట్టు రూపంలో కబలించడంతో తల్లి రాణి, అన్నయ్య రాహుల్ పెద్దగా రోదించడంతో స్థానికులు చేరుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టానికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి తెలిపారు. ఈ సంఘటనలతో బాలుడి తల్లి, బంధువులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. బాలుడి తండ్రి రాము ఉపాధి నిమిత్తం ఇజ్రాయెల్ దేశంలో ఉన్నాడు. ఈ సంఘటనతో కమ్మర్‌పల్లిలో, సంఘటన జరిగిన ఉప్లూర్‌లో, బాలుడి కుటుంబ పూర్వ స్వగ్రామమైన నాగాపూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.


రోదిస్తున్న కుటుంబీకులు, బంధువులు

వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యం


మోనిక


సునీత


వీణ

ఆర్మూర్ రూరల్ : మండలంలోని గోవింద్‌పేట్‌కు చెందిన జోగు మోనిక అనే 18 ఏళ్ల యువతి పదిహేను రోజులుగా కనిపించడం లేదని తన తండ్రి జోగు కృష్ణ సోమవారం సాయంత్రం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు. గత నెల 15వ తేదీన మోనిక నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో ఉన్న తన సోదరి దగ్గరకు వెళ్తున్నానని చెప్పి వెళ్లింది. కాగా వెల్మల్‌కు వెళ్ల లేదని పెద్ద కూతురు ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు అన్ని చోట్ల మోనిక ఆచూకీ కోసం వెతికి చివరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

జలాల్‌పూర్‌లో గృహిణి...

వర్ని : మండలంలోని జలాల్‌పూర్‌కు చెందిన గృహిణి అదృశ్యమైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఈ వివరాలను ఎస్సై చంద్రశేఖర్ విలేకరులకు వెల్లడించారు. గ్రామానికి చెందిన గృహిణి సునీత డిసెంబర్ 30న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భర్త సాయిలుతో పాటు కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకీ లభించకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జిల్లాకేంద్రంలో బాలిక...

నిజామాబాద్ క్రైం : జిల్లా కేంద్రంలోని గౌతంనగర్‌లో నివాసం ఉంటున్న బండారి వీణ అనే 15 ఏళ్ల బాలిక కనిపించకుండాపోయిందని ఆమె కుటుంబీకులు సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనకు మూడో టౌన్ ఎస్సై కృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వీణ స్థానిక దుబ్బ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతోంది. ఆమె డిసెంబర్ 29వ తేదీ సాయంత్రం 7.30 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. వెతికినా ఆచూకీ లభించకపోడంతో బాలిక తండ్రి బండారి గణేశ్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు ఇచ్చాడు. బాలిక ఆచూకీ తెలిసిన వారు నగర సీఐ-94407 95407, మూడో టౌన్ ఎస్సై-94407 95416, మూడో టౌన్-08462-220350 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

విషాదం నింపిన విహార యాత్ర

- కరెంటు వైర్లు తగిలి విద్యార్థి మృతి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన
- మృతుడు కామారెడ్డి జిల్లావాసి
- వాజిద్‌నగర్‌లో మిన్నంటిన రోదనలు

బాన్సువాడ, నమస్తే తెలంగాణ : స్నేహితులతో కలిసి విహార యాత్రకు వెళ్లిన ఓ విద్యార్థి మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాదం నిండింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావ్‌పేట్ మండలం ఊట్లపల్లిలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద జరిగిన సంఘటన వాజిద్‌నగర్ గ్రామాన్ని శోకసంద్రంలో ముంచింది. మృతుడు సందీప్ (17) బిచ్కుంద మండలం వాజిద్‌నగర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందిన విఠల్-వెంకటలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు. ఈ కుటుంబం కూరగాయలు సాగు చేస్తూ జీవితం నెట్టుకొస్తోంది. కుమారున్ని బాన్సువాడలోని ఓ ప్రైవేటు ఒకేషనల్ కళాశాలలో చేర్పించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల బృందాన్ని విహార యాత్రకు తీసుకెళ్లింది. యాత్రలో సందీప్ వాహనంపై కట్టిన బట్టల బ్యాగులను దించే ప్రయత్నంలో పైన కరెంటు వైర్లు తగలడంతో విద్యుత్తు షాక్‌కు గురై మృతి చెందాడు. విహార యాత్రకు వెళ్లిన కొడుకు కానరాని లోకాలకు వెళ్లాడంటూ తల్లిదండ్రుల రోదిస్తున్న తీరు అందరినీ కలిచివేస్తోంది. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన విఠల్ తాను పెద్దగా చదువుకోలేదని, తన కొడుకులను ప్రయోజకుడ్నిచేయాలని వృత్తి విద్యాకోర్సులో చేర్పించాడు. ఈ ఘటనతో కన్నవారి ఆశలు అడియాశలయ్యాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

భద్రాద్రి జిల్లాలో ఘటన....

అశ్వారావుపేట, నమస్తే తెలంగాణ: విహార యాత్రకు బయలుదేరిన విద్యార్థుల్లో విషాదం మిగిలింది. ఆంగ్ల సంవత్సరాదిన మృత్యువు పలకరించటంతో శోకసంద్రంలో మునిగిపోయారు. సంతోషంగా సాగుతున్న విహార యాత్రలో ఒక్కసారిగా విషాదం నెలకొంది. మరికొద్ది క్షణాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకునే సమయంలో విద్యార్థి మృత్యువాత పడ్డాడు. మరో విద్యార్థి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. కామారెడ్డి మండలం బాన్సువాడకు చెందిన ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు డిసెంబర్ 29న రాత్రి విహార యాత్రకు బయలుదేరారు. కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్‌తో పాటు మరో ఐదుగురు అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు పయనమయ్యారు. టూరిస్ట్ బస్సు సరిపోకపోవటంతో అదనంగా ఇంకో వాహనం (తుఫాన్)లోనూ కొంత మంది విద్యార్థులు ఎక్కారు. మొదట ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ టూర్ పూర్తి చేసుకుని వైజాగ్ వెళ్లి అన్నవరం మీదుగా భద్రాచలం బయలుదేరారు. మార్గమధ్యలో అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి సమీపంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద స్నానాలు చేసేందుకు వాహనాన్ని నిలిపారు. వాహనంపై ఉన్న లగేజీను కిందకు దించేందుకు పైకి ఎక్కారు. వాహనం నిలిపిన చోటే పైన 11 కేవీ విద్యుత్తు వైర్లు తగలటంతో వెంటనే మోడె సందీప్ (17) అక్కడికక్కడే కింద పడి మృతి చెందాడు. మరో విద్యార్థి గండా సతీశ్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ తోటి విద్యార్థులు నిర్ఘాంతపోయారు. వెంటనే అప్రమత్తమైన తోటి విద్యార్థులు ఇద్దరినీ అశ్వారావుపేటలోని ప్రయివేట్ దవాఖానకు తరలించారు. అప్పటికే సందీప్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సతీశ్‌కు ప్రాథమిక వైద్యం అందించిన తర్వాత పరిస్థితి విషమంగా ఉండటంతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు హైదరాబాద్ తీసుకెళ్లారు. పోస్ట్‌మార్టం నిమిత్తం సందీప్ మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సంఘటనతో తోటి విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారు. ఒక స్నేహితుడు నిర్జీవంగా, మరో స్నేహితుడు అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని జీర్ణించుకోలేకపోయారు. స్నేహితుల కోసం విద్యార్థులు రోదించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపడతామని ఎస్‌హెచ్‌వో బాబూరావు తెలిపారు. విద్యార్థుల బంధువులకు సమాచారం ఇచ్చామని, సతీశ్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


సందీప్ మృతదేహం

కర్షకుల్లో హర్షం



అలీసాగర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి: తెలంగాణ వస్తే చీకట్లు కమ్ముకుంటాయన్న సీ మాంధ్ర పాలకుల వ్యాఖ్యలను పటాపంచలు చేస్తూ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గృహాలకు, పరిశ్రమలకు, వాణిజ్య సముదాయాలకు కోతలు లేని కరెంటు సరఫరా కొనసాగుతోంది. తెలంగాణలో మిగులు కరెంటు ఉండడంతో గత ఏడాది జూన్ నుంచి రైతులకు పట్టపగలే తొమ్మిది గంటల కరెంటును ఉచితంగా అందించారు. ఇప్పుడు ఉత్తరాది నుంచి కూడా తెలంగాణకు కరెంటు కనెక్టివిటీ ఉండడంతో కరెంటుకు లోటన్నది లేకపోవడంతో రైతులకు 24గంటల కరెంటు ఇవ్వాలని ప్రభుత్వం చేసిన చొరవ, ఆచరణలోకి రావడంతో రైతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయం దండగా కాదు, తెలంగాణలో పండగనే అని రైతులకు ఎరువులు, విత్తనాలు, సబ్సిడీపై ఇవ్వడమే కాకుండా మే నుంచి ఎకరాకు రూ. 4వేలు ఇస్తామని, ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలు ముందుగా కరెంటుకు 24గంటలు అందించేందుకు సిద్ధపడింది. కొత్త సంవత్సరం తొలి రోజు నుంచే 24 గంటల కరెంటును ఇవ్వడంతో కర్షకుల్లో ఆనందం వెల్లివిరిసింది. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పు డు పోతుందో తెలియని పరిస్థితుల్లో మోటారు పంపుసెట్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను పెట్టుకున్న రైతులు ఇప్పుడు వాటి అవసరం ఉండదని చెప్పడమే ప్రత్యక్ష ఉదాహరణ. అధికారులు ఇప్పటికే ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని సూచనలు చేయడంతో రైతులు స్వచ్ఛందగా తొలగించుకున్నారు. సోమవారం తెల్లవారే సరికే నిరంతరం కరెంటు సరఫరా జరుగుతుండడంతో రైతు లు కొత్త సంవత్సరం పండుగను చేసుకున్నారు. రైతుల శ్రేయస్సును గుర్తించిన ప్రభుత్వాన్ని వేనోళ్ల పొగిడారు. రైతులు స్వచ్ఛందంగా జిల్లా అంతటా సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. రైతే రాజు అన్న నానుడిని నిజం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న చొరవను అందరూ గుర్తు చేసుకొని సంబురాలు చేసుకున్నారు.

అర్బన్‌లో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

నగరంలోని అర్సపల్లిలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు నవీన్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి రైతులు క్షీరాభిషేకం చేశారు. రైతుల కష్టాలు తెలిసిన దేవుడు కేసీఆర్ అన్నారు.

బోధన్‌లో...

బోధన్ డివిజన్‌లోని బోధన్, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ సరఫరా పై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. బోధన్ మండలం సాలురా సబ్‌స్టేషన్ వద్ద సీఎం చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. రెంజల్ మం డల కేంద్రంలోని శివారులోని సబ్‌స్టేషన్ వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నవీపేట్‌లోని సొసైటీ కార్యాలయంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం జరిగింది. కోటగిరి మండల కేంద్రంలో ఆ మండల టీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం, మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు స్వీట్లను పంచారు.

ఆర్మూర్‌లో...

రైతాంగ సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ, సీఎం కేసీఆర్ ధ్యేయమని ఆర్మూర్ నియోజకవర్గ ప్ర భుత్వ పథకాల పర్యవేక్షణ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, ఆర్మూర్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేగాం ఇట్టెడి లింగారెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం పెర్కిట్-కోటార్మూర్ గ్రామ పంచాయతీ చౌరస్తాలో సీఎం కేసీఆర్, ఎంపీ కవి త, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నందిపేట్ మండలోని బాద్గుణ గ్రామంలో సోమవారం సర్వసమాజ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

డిచ్‌పల్లిలో...

రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వం 24 గంటల పాటు నిరంతరం విద్యుత్ సరఫరా చారిత్రత్మాకం అని పేర్కొంటూ సోమవారం రూరల్ ని యోజకవర్గంలోని 5 మండలాల్లో టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, రైతులు సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. టీయూలో టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించగా, డిచ్‌పల్లిలో తల్లి తెలంగాణ విగ్రహం ఎదుట పార్టీ మండల అధ్యక్షుడు శక్కరి కొండ కృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సిరికొండలో పార్టీ అధ్యక్షుడు తోట రాజన్న, జక్రాన్‌పల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, కొండ శ్రీనివాస్, ఇందల్వాయిలో పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, జిల్లా సర్పంచుల ఫోరం కన్వీనర్ పాశం కుమార్, ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి కేసీఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు.

అలీసాగర్‌లో పర్యాటకుల సందడి





ఎడపల్లి: మండలంలోని అలీసాగర్ ఉద్యానవనం సోమవారం పర్యాటకులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం కావడంతో, దీనికి తోడు సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో పర్యాటకులు అలీసాగర్ ఉద్యానవనానికి తరలివచ్చారు. పర్యాటకులు సామూహిక భోజనాలు చేశారు. బోటింగ్ పాయింట్ పర్యాటకులతో కిక్కిరిసిపోయింది.

కొత్త ఏడాదిలో పాలనపై మరింత పట్టు



నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి: కొత్త ఏడాదిలో పాలనపై మరింత పట్టు సాధిస్తూ ప్రాధాన్యతాంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ఇన్‌చార్జి కలెక్టర్ ఎ. రవీందర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు టాప్ పొజిషన్‌లో నిలిచి ప్రభుత్వ ప్రశంసలందుకుంటున్న క్రమంలోనే కొత్త ఏడాదిలోకి అడుగిడిన సందర్భంగా జిల్లా పరిపాలనాధికారిగా రవీందర్‌రెడ్డి నిర్దేశించుకున్న లక్ష్యాలు, కొత్త నిర్ణయాల పై తన అభిప్రాయాలను నమస్తే తెలంగాణతో పంచుకున్నారు.

ఈ ఏడాది ప్రధానంగా ఏడు అంశాలపై దృష్టి కేంద్రీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూనే అమలు చేయాల్సిన పథకాల మీద ఈ ఏడాది ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా విద్య, వైద్యం, డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకం, వ్యవసాయం, మిషన్ భగీరథ, ఉపాధిహామీ, హరితహారం ఈ ఏడు పథకాలు, శాఖలపై ఈ ఏడాది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి వీటి అమలులో పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు నిర్దేశించిన గడువు మేరకు అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగాన్ని సమన్వయంగా ముందుకు నడిపిస్తూ, పరస్పర సహకారంతో ఈ ఏడు అంశాలపై తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు రవీందర్‌రెడ్డి వివరించారు. ఇప్పటికే రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన 95శాతం క్లియర్‌గా చేసిన నేపథ్యంలో పార్ట్ – ఏకు సంబంధించి సర్వే పని పూర్తయిందని, పార్టు –బీ కింద వివాదాస్పద భూ రికార్డుల పరిష్కారం, అసైన్డ్ భూములు రీ అసైన్‌మెంట్ ప్రక్రియ తదితర కార్యక్రమాలు పూర్తి చేయాల్సి ఉందని వీటిని ప్రభుత్వ నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, గొర్రెల పంపిణీ పథకం ఇచ్చిన లక్ష్యం మేరకు ఇప్పటి వరకు నూటికి నూరు శాతం పూర్తి చేశామన్నారు.

75శాతం దిశగా సర్కారు దవాఖానల్లో డెలివరీలు..

ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకంతో సర్కారు దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందని కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడున్న 60శాతం డెలివరీల సంఖ్యను 75శాతానికి పెంచడమే లక్ష్యంగా మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేస్తామని అన్నారు. దీంతో పాటు వైద్య రంగానికి సంబంధించి వంద శాతం ఇమ్యూనైజేషన్ జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత ఇమ్యూనైజేషన్ ప్రక్రియ వంద శాతం చేయించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఎంపీ సూచనల మేరకు ప్రణాళికబద్ధంగా వంద శాతం ఇమ్యూనైజేషన్ చేపట్టి మతా శిశు సంరక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

'పది'లో 97శాతం ఉత్తీర్ణత సాధిస్తాం...

రానున్న పదో తరగతి పరీక్షల్లో సర్కారు బడుల్లో చదివే విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ప్రభుత్వం ప్రత్యేక మెనూను ప్రవేశపెట్టి పౌష్ఠికాహారం అందిస్తుందని వీటిల్లో ఇక పై మరింత నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ కవిత ఆలోచనల మేరకు సాయంత్రం పూట పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం నేటి నుంచి (మంగళవారం) ప్రారంభమవుతుందని తెలిపారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల వేగాన్ని పెంచుతాం...

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల విషయంలో ఈ ఏడాది ప్రత్యేక చర్యలు చేపట్టి పనులు వేగవంతం చేస్తామని రవీందర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 80 ఇండ్లు పూర్తయ్యాయని, కోటగిరి మండలం దోమలెడ్గిలో 40 ఇండ్ల గృహ ప్రవేశం జరిగిందని, త్వరలో రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో మరో 40 ఇండ్లు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇవే కాకుండా నగరంలో వెయ్యి నుంచి 1200ల ఇండ్లు పూర్తయ్యే దశకు చేరుకున్నాయని బోధన్, ఆర్మూర్‌లలో కూడా డబుల్ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరిగిందని అన్నారు.

సాగుకు సరిపడా సాగునీరు..

ఎస్సారెస్పీ, నిజాంసాగర్ నుంచి జిల్లాకు కేటాయించబడిన సాగు విస్తీర్ణానికి సరిపడా నీటిని విడుదల చేసి ప్రతి ఎకరాలకు నీరందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గడిచిన యాసంగి సీజన్‌లో జిల్లా రైతాంగానికి సరిపడా సాగునీరందించ డం ద్వారా రికార్డు స్థాయిలో వరి సాగు విస్తీర్ణమైందని తెలిపా రు. ప్రభుత్వం కొత్త సంవత్సరం నుంచి అందిస్తున్న 24 గంటల ఉచిత కరెంటును సద్వినియోగం చేసుకోవడం ద్వారా, ఎస్సారెస్పీ, నిజాంసాగర్ నుంచి వచ్చే సాగునీటి ద్వారా రైతాంగానికి అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మార్చి నెలాఖరు నాటికి భగీరథ నీళ్లు...

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ పనులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి జిల్లాలోని అన్ని ఆవాసాల్లో బల్క్ వాటర్‌ను సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధిహామీ పనుల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హరితహారంలో భాగంగా గత ఏడాది 1.80 కోట్ల మొక్కలను నాటి రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నామని, ఈ ఏడాది జూన్, జూలై మాసంలో మళ్లీ జిల్లాకు ఇచ్చిన టార్గెట్ 1.80 కోట్ల మొక్కలను నాటి హరితహారంలో జిల్లాను ముందు ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ/ జక్రాన్‌పల్లి/ సిరికొండ/ ఇందల్వాయి/ మోపాల్: రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తును సోమవారం నుంచి ప్రారంభించడంపై మండలంలోని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శక్కరి కొండ కృష్ణ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు రైతాంగం తరపున రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒడ్డెం నర్సయ్య, నల్లవెల్లి సాయిలు, దేశ్‌పెద్ది శ్రీనివాస్ రావు, గ్యానాజి అంజి రెడ్డి, నడ్పిన్న, లింగం, గంగరత్నం, తోట చిన్న సాయిలు, సత్యనారాయణ గుప్తా, మోహన్ రెడ్డి, సుంకం మోహన్, లాయక్ అలీ, సతీష్, కిషన్, తదితరులున్నారు. అదేవిధంగా టీయూ బాలుర వసతి గృహం ఎదుట టీఆర్ఎస్‌వీ టీయూ అధ్యక్షుడు గైని సంపత్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాందాస్ నాయక్, రాంబాబు, అజయ్, గోవర్ధన్, పవన్, నజిరొద్దీన్, ప్రదీప్, రమేశ్ పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, రైతులు సీఎం కేసీఆర్, ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రైతులు తిరుపతిరెడ్డి, ముత్యంరెడ్డి, సాయరెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట రాజన్న ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచి ఎన్నం రాజారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మాలావత్ దేవీదాస్, మోతె చిన్నారెడ్డి, మహ్మద్ అన్సార్, ఎదురుగట్ల రామస్వామి గౌడ్, బుచ్చ రెడ్డి, నవీన్‌రెడ్డి, గంగారెడ్డి, బాబురావు, రైతులు పాల్గొన్నారు. ఇందల్వాయిలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్ నాయక్ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచి పాశం కుమార్, వైస్‌ఎంపీపీ ముత్యన్న, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసు, రఘు, అనుహుస్సేన్, బాల్‌రాం, అంబర్‌సింగ్, షేక్ హుస్సేన్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. సీఎం కేసీఆర్‌కు రైతుల తరపున రుణపడి ఉంటామని టీఆర్ఎస్ మోపాల్ మండల అధ్యక్షుడు సిరిపురం ముత్యంరెడ్డి అన్నారు. 24 గంటల పాటు వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కెతరి నారాయణ, సిరిపూర్ ఉప సర్పంచి సుమన్, టీఆర్ఎస్ నాయకులు పెర్క తిరుపతి, సాయిరెడ్డి పాల్గొన్నారు.


మోపాల్‌లో మాట్లాడుతున్న నాయకులు

ఇన్‌చార్జి కలెక్టర్‌కు సన్మానం


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ బూర్గుల సంతోష్ రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సోమయ్య, ఆలయ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ సుదర్శన్ రావు, సభ్యులు ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ డైరెక్టర్లు యెండల ప్రసాద్, మాణిక్యశర్మ, పూజారి హరికృష్ణ ఉన్నారు.

పార్టీ పటిష్టతకు పాటుపడాలి

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ/ ధర్పల్లి/ నిజామాబాద్ రూరల్/ సిరికొండ/ ఇందల్వాయి: టీఆర్ఎస్ పార్టీ పటిష్ఠతకు నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు, టీఆర్ఎస్ యువ నాయకుడు బాజిరెడ్డి జగన్‌కు డిచ్‌పల్లి మండల నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ దాసరి ఇందిర, మండల అధ్యక్షుడు శక్కరి కొండ కృష్ణ, నాయకులు ఒడ్డెం నర్సయ్య, లక్ష్మీనర్సయ్య, గ్యానాజి అంజి రెడ్డి, తాంద్ర అంజయ్య, నడ్పన్న, సాయన్న, లింగం, నహీం, సురేశ్ పాల్గొన్నారు. అదేవిధంగా టీఆర్ఎస్ ధర్పల్లి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు, టీఆర్ఎస్ యువ నాయకుడు బాజిరెడ్డి జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల హన్మంత్ రెడ్డి, గోవింద్‌పల్లి సర్పంచి సుమలత, రవి, ధర్పల్లి ఉప సర్పంచి బద్ధం చిన్న గంగారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, ఎం.రవి పాల్గొన్నారు. నిజామాబాద్ రూరల్ నుంచి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు, టీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు బాజిరెడ్డి జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీలు దాసరి ఇందిర, రాజన్న, ఇమ్మడి గోపి, మంజుల, జడ్పీటీసీలు అయిత సుజా, తనూజ, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిటికెల నారాయణ రెడ్డి, నాగేశ్వర్‌రావు, మధుకర్‌రావు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి అంకల గంగాధర్, యువ నాయకులు పవన్‌కుమార్, నవీన్, దత్తు, రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు. సిరికొండ నుంచి పార్టీ నాయకులు యువ నాయకుడు బాజిరెడ్డి జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిరికొండ మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు తోట రాజన్న, సొసైటీ చైర్మన్ ఇజాపా గోపాల్, నాయకులు అయిత ఫీలిప్, మాలావత్ దేవీదాస్, గాండ్ల రాజేందర్, సిరికొండ ఎస్సై బషీర్ పాల్గొన్నారు. ఇందల్వాయి నుంచి టీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇందల్వాయి సర్పంచి కుమార్ పాశం కుమార్, ఎల్లారెడ్డిపల్లి సర్పంచి మఠంల శేఖర్, లోలం సర్పంచి అనురాధ, మండల అధ్యక్షుడు రమేశ్ నాయక్, వైస్ ఎంపీపీ ముత్యన్న, సీనియర్ నాయకులు దాసు, రఘు, అంబర్ సింగ్, పరుశురాం నాయక్, అను హుస్సేన్ షేఖ్ హుస్సేన్, లింబాద్రి, అంజ్య, మొచ్చగోపాల్, చింతల పల్లి గోపి పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిచ్‌పల్లి నాయకులు

కానిస్టేబుళ్లకు సన్మానం


కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న కమాండెంట్

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని ఏడో బెటాలియన్‌లో ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్‌ఎస్సై ఎం. రమేశ్, హెడ్ కానిస్టేబుల్ ఎ. రాజేశ్వర్‌ను కమాండెంట్ ఎన్‌వీ సాంబయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కేవీ రమణ, ఆర్‌ఐలు జ్ఞానేశ్వర్ రావు, శ్రీనివాస్ రావు, డి. రామకృష్ణ, వి.సంజీవ రెడ్డి, బెటాలియన్ ఆర్‌ఎస్సై కిషన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్‌తో క్రమశిక్షణ


వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రిన్సిపాల్

ధర్పల్లి: ఎన్‌ఎస్‌ఎస్‌తో వలంటీర్లలో క్రమశిక్షణతో కూడిన సేవాభావం అలవడుతుందని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజీయొద్దీన్ అస్లమ్ అన్నారు. మండలంలోని చల్లగర్గె గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహించిన శిబిరంలో వలంటీర్లు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాల నిర్వహణ, పలు అంశాలపై అవగాహన కల్పించారు. సోమవారం ముగింపు ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎన్‌ఎన్‌ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి మగ్గిడి రాజు, ఎన్‌ఎన్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి తిరుపతిగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ వరం


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు

సిరికొండ: సీఎంఆర్‌ఎఫ్ బాధితులకు వరం లాంటిదని ఎంపీపీ బోయిడి మంజుల, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట రాజన్న అన్నారు. మండల కేంద్రంలో హుస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన సాయమ్మకు, సిరికొండకు చెందిన రాజేందర్‌కు, పందిమడుగు గ్రామానికి రాజుకు మంజూరైన సీఎంఆర్‌ఎప్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఇజాపా గోపాల్, ఎంపీటీసీ గొర్రె సంతోష్, నాయకులు అయిత ఫిలీప్, మాలావత్ దేవీదాస్, గాండ్ల రాజేందర్, మోతె చిన్నారెడ్డి, బాబురావు, మాద శ్రీనివాస్, బోయిడి ప్రకాశ్, లక్ష్మి, భాస్కర్, అంజయ్య పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నిజామాబాద్ రూరల్: నూతన సంవత్సరం పురస్కరించుకొని రూరల్ మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మాధవనగర్ సాయిబాబా ఆలయానికి ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బూర్గుల సంతోష్ రెడ్డి, డైరెక్టర్లు యెండల ప్రసాద్, గోడుగు మల్లేశ్, సీహెచ్ కిశోర్‌రావు, యమున సాయిబాబాను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మాణిక్యశర్మ, హరికృష్ణ వేదమంత్రోచ్చరణల మధ్య అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కొత్త సంవత్సరం సందర్భంగా సుమారు 10వేల మంది భక్తులు సాయిబాబాను దర్శించుకున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ సుదర్శన్‌రావు తెలిపారు. సారంగపూర్ హన్మాన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న చర్చిల్లో నూతన సంవత్సరం సందర్భంగా క్రైస్తవులు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముబారక్‌నగర్, గూపన్‌పల్లి, మల్లారం, సారంగపూర్, ఖానాపూర్, కాలూర్, గుండారం, మల్కాపూర్ (ఏ), జలాల్‌పూర్, కేశాపూర్ తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించే కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఫాస్టర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి అండగా నిలవాలి

మోపాల్: జిల్లా రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్సీ భూపతిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రైతాంగానికి 24గంటల విద్యుత్తు అందించడం చరిత్రాత్మకమని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీపీ యాదగిరి, టీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మహేంద్, నాయకులు పోశెట్టి, తిరుపతి, లింగం పాల్గొన్నారు.

బోధన్

ntnews.com ntnizamabad.com

సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



స్వీట్లు పంచిపెడుతున్న టీఆర్ఎస్ నాయకులు



లైన్‌మెన్ సురేశ్‌ను సన్మానిస్తున్న రైతులు, నాయకులు

బోధన్, నమస్తే తెలంగాణ : బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరాస్తాలో తెలంగాణ టెంట్ వద్ద సోమవారం సీఎం కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బోధన్ మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, టీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి వీఆర్.దేశాయ్, పట్టణ అధ్యక్షుడు ఆబేద్ అహ్మద్ సోఫీ మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అంచెలంచెలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. రైతాంగానికి పలు సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేస్తోందన్నారు. నూతన సంవత్సరంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వాలు చేపట్టని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరానే ఉండదని ప్రతిపక్షాలు చేసిన విమర్శలను తిప్పికొట్టేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరా కానుకగా ప్రభుత్వం అందించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజలు, రైతులు గుర్తించాలని వారు అన్నారు. కార్యక్రమంలో శివాలయం, మారుతీ మందిరాల చైర్మన్లు పాలవార్ సాయినాథ్, గుమ్ముల అశోక్‌రెడ్డి, అబ్దుల్‌కరీం, సుదర్శన్‌గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బుద్దె రాజేశ్వర్, తెలంగాణ జాగృతి జిల్లా కోశాధికారి కొట్టూరి నర్సింలు, యువజన విభాగం అధ్యక్షుడు జాడే సతీశ్‌కుమార్, పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.గంగాధర్‌గౌడ్, నాయకులు ధూప్‌సింగ్, రాజాగౌడ్, శ్యాంరావు, అశ్వాక్‌అహ్మద్, నిన్నే కృష్ణ, ఫిరోజ్ ఖాన్, రుద్ర సత్యనారాయణ, గుండేటి రాములుతో పాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్

బోధన్ రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడని, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుద్దెరాజేశ్వర్ అన్నారు. సోమవారం బోధన్ మండలంలోని సాలూర గ్రామంలో 33/11కేవీ సబ్ స్టేషన్ వద్ద రైతులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్తును అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్తు శాఖ లైన్‌మన్ సురేశ్‌కు, సాలూర గ్రామ ఆదర్శ రైతు కేజీ గంగారాంకు రైతులు, నాయకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాలూర షకీల్, నాయకులు అల్లే వెంకటి, పాండు, డిస్కో సాయిలు, బిల్లా హన్మాండ్లు, ఖాదీర్, అమీర్, దత్తాత్రి, గౌరాజీ, నర్సింలు, సంజీవ్, తగ్గెల్లి, సాలూర క్యాంప్ సర్పంచులు మానిక్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో సోమవారం రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమం లో వినోద్‌నాయక్, కల్లుర్కి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నవీపేటలో..

నవీపేట : అన్నదాతలకు ప్రభుత్వం 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయడాన్ని హర్షిస్తూసోమవారం మండల కేంద్రంలో సింగిల్ విండో ఆవరణలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్లం రమేశ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ మండల కమిటీ సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ న్యాలకంటి అబ్బన్న, పోతన్న, నర్సింలు, యాదవ్, ఉమర్, అల్తాఫ్, రుక్మయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో..

రెంజల్ : రైతులకు నిరంతరంగా 24 గంటల పాటు వ్యవసాయ రంగానికి నాణ్యమైన త్రిఫేజ్ విద్యుత్తు అందించిన ఘనతగా దేశ చరిత్రలో ఏకైక సీఎం కేసీఆర్‌కు దక్కిందని బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ ధనుంజయ, మండలాధ్యక్షుడు భూమారెడ్డి పేర్కొన్నారు. రెంజల్ మండల శివారులో మండల నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఖాళీ అవడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ కాశం సాయిలు, సర్పంచులు తెలంగాణ శంకర్, సుభాష్, మైనార్టీ నాయకుడు రఫియోద్దీన్, మండల నాయకులు రాఘవేందర్, రాము, శేఖర్, మౌలానా, వికార్‌పాషా, అఖిల్‌బేగ్, గఫార్, కాశీనాథ్‌రెడ్డి, నీరడి రమేశ్, అక్తర్, సాయిలు, సుల్తాన్, ఖాయ్యూం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో..

కోటగిరి : రైతు బాగుంటే అన్ని బాగున్నట్లేనని రైతును రాజు చేయగమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ మోరె సులోచన, జడ్పీటీసీ పుప్పాల శంకర్ అన్నారు. 24 గంటల విద్యుత్తు ఇవ్వడంతో రైతులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో వద్ద సీఎం కేసీఆర్, మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌పటేల్, వైస్ ఎంపీపీ వల్లెపల్లి శ్రీనివాసరావు, సర్పంచి హెచ్ స్వరూప, మండల కన్వీనర్ ఎజాజ్‌ఖాన్, గంగాధర్‌దేశ్‌ముఖ్, బర్ల గంగారాం, కొల్లూర్ కిశోర్, బర్ల రవికుమార్, బీమా సాయిరెడ్డి, పత్తి లక్ష్మణ్, కూచి సిద్ధూ, అమని విఠల్, రఫీ, తేళ్ల అరవింద్, కూచి అరుణ్, మాశెట్టి శివ, విజయ్‌పటేల్, గంట్ల విఠల్, బేగరి రాములు, చోటేమియా, సంగ్రాంపటేల్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్ : వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయడం సంతోషంగా ఉందని టీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రైతులు స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లను తొలగించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పత్తిరాము, గ్రామ రైతు సమన్వయకర్త తోట శంకర్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు అక్కపల్లి నాగేందర్, రుద్రూర్ ఉప సర్పంచి నర్సయ్య, రుద్రూర్ కార్యదర్శి గంగారాం, సులేమాన్‌ఫారం గ్రామ అధ్యక్షుడు కరీం, గొల్లకుర్మ సంఘం అధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి ఓ.సాయన్న, టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు లాల్‌మహ్మద్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా భావంను అలవార్చుకోవాలి



విద్యార్థినులకు పరీక్షల అట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బోధన్ రూరల్ : ప్రతి ఒక్కరూ సేవా భావాలను అలవర్చుకోవాలని బోధన్ రూరల్ ఎస్సై అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామ శివారులో కస్తూర్బాలో అప్పులెంట్ సాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ సీఈవో పవన్‌రాజ్ ఆధ్వర్యంలో ఎస్సై అశోక్‌రెడ్డి విద్యార్థులకు పరీక్ష అట్టలు, కంబాక్స్ పంపిణీ చేశారు. విద్యార్థినులు ఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా కల్లు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

రెంజల్ : లైసెన్స్ లేకుండా కల్లు విక్రయించే ముస్తే దారులపై కేసులు నమోదైన తిరిగి కొనసాగించే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని బోధన్ ఎక్సైజ్ సీఐ రాములు హెచ్చరించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రెంజల్ మండలం నీలా, ఇతర గ్రామాల్లో కల్లు దుకాణలపై సోమవారం దాడులు నిర్వహించి విక్రయించేందుకు నిల్వ ఉన్న కల్తీకల్లు ధ్వంసం చేసి, కల్లు శాంపిల్ తీసుకొని ల్యాబ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. మండలంలో లైసెన్స్ లేకుండా కల్లు విక్రయాలు కొనసాగుతున్నాయని అందిన ఫిర్యాదుల మేరకు దాడులు నిర్వహించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నెల రోజుల వ్యవధిలో తిరిగి పట్టుబడితే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. హెచ్చరించారు. ల్యాబ్ నుంచి వచ్చే నివేదిక ఆధారంగా విక్రయించిన ముస్తేదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎస్సై విజయ్, సిబ్బంది ఉన్నారు.

గుండెపోటుతో మాజీ ఎంపీపీ మృతి

బోధన్ రూరల్ : మండలంలోని హున్సా గ్రామానికి చెందిన ఇస్లాంపూర్ గంగా శంకర్(70) మాజీ ఎంపీపీ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. నందిపేట్‌లో బంధువుల ఇంటికి వెళ్లగా రాత్రి గుండెపోటు రావడంతో ఆయన అక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. దీంతో ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. సోమవారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. ఇస్లాంపూర్ గంగాశంకర్ వైస్ ఎంపీపీగా పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా 2013లో తెలంగాణ ఉద్యమం సందర్భంగా అప్పటికి ఎంపీపీగా ఉన్న గిర్దావర్ గంగారెడ్డి రాజీనామా చేయడంతో ఆ పదవీ ఖాళీ ఏర్పడింది. దీంతో ఆ పదవికి ఎన్నికయ్యారు. కొన్ని నెలల పాటు ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. ఆయన మృతదేహాన్ని బోధన్ ఎంపీపీ గంగాశంకర్, మాజీ ఎంపీపీ గిర్దావర్ గంగారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుద్దెరాజేశ్వర్‌తో కేపీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు సర్పంచులు, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

మేరు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేరు సంఘం సభ్యులు

వర్ని : మండలంలోని చందూర్ గ్రామంలో మేరు సంఘం సభ్యులు 2018 సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల మేరు సంఘం అధ్యక్షుడు గుడూరు శేఖర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

బోధన్ రూరల్ : బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటుకు సోమవారం స్థానిక సర్పంచి సంజీవ్‌నాయక్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల సహకారంతో మహాత్మా గాంధీ విగ్రహం నిర్మించేందుకు భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

బోధన్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం బోధన్ పట్టణంలోని కచక్రేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయాల్లో ప్రత్యేకంగా అన్న పూజ చేశారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నదానంలో పాల్గొన్నారు. అన్న పూజ, అన్నదానం కార్యక్రమాన్ని బోధన్ పట్టణం రాకాసిపేట్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్ఆర్ ప్రసాద్, రమాదేవి దంపతులు నిర్వహించారు. ప్రతి ఏటా జనవరిలో తొలి సోమవారం రోజున అన్నపూజను గత ఆరేళ్లుగా ఈ దంపతులు నిర్వహిస్తున్నారు. పలువురు ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. ఆలయం ప్రధాన అర్చకుడు గణేశ్ మహారాజ్, మహేశ్ మహారాజ్, పాప మహారాజ్ తదితరులు వీటిని జరిపించారు. భక్తులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సం ఖ్యలో చక్రేశ్వరుడిని సందర్శించుకుని పూజలు చేశారు. ఏర్పాట్లను శివాలయం కమిటీ చైర్మన్ పాలావార్ సా యినాథ్, కార్య నిర్వాహణాధికారి జి.వేణు, ఆలయం ధర్మకర్తలు పర్యవేక్షించారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

రెంజల్ : పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం నర్సింహారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దామోదర్, మండలాధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

రుద్రూర్ : మండల కేంద్రంలోని వీరభద్ర దేవాలయం నుంచి అయ్యప్ప స్వాములు సోమవారం శబరికి బయలుదేరి వెళ్లారు. రుద్రూర్‌లోని 10మంది అయ్యప్ప స్వాములు 40 రోజులు దీక్షబూని ఇరుముడి కట్టి స్వామియేశరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప భక్తి పాటలు పాడుతూ శబరికి పయనం అయ్యారు. తమ కోరుకున్న కోరికలు తీర్చే దైవం అయ్యప్ప దర్శనం చేసుకునేందుకు నెత్తిన ఇరుముడి పెట్టుకుని పయనం అయ్యారు.

రైతాంగ సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : రైతాంగ సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఆర్మూర్ నియోజకవర్గ ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దేగాం ఇట్టెడి లింగారెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం పెర్కిట్–కోటార్మూర్ గ్రామ పంచాయతీ చౌరస్తాలో సోమవారం వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటును ప్రారంభించడాన్ని పురస్కరించుకొని సీఎం కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చిత్రపటానికి టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... రాష్ట్రం రాక ముందు అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ వస్తే కరెంటు ఉండదని, విద్యుత్తు తీగలపై బట్టలు ఆరబెట్టుకోవాల్సి వస్తుందన్నారు. ప్రస్తుతం కిరణ్‌కుమార్‌రెడ్డి వచ్చి తెలంగాణలో చూడాలని హితవు పలికారు. కరెంటు ఇవ్వాలని రైతులు ధర్నాలు చేస్తే కాల్పులు జరిపిన చరిత్ర గత ప్రభుత్వాలదన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ రైతులు అడగముందే 24 గంటల కరెంటును వ్యవసాయానికి ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కేసీ. ముత్తెన్న, పెర్కిట్ సొసైటీ చైర్మన్ నచ్చు చిన్నారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఇట్టెడి భాజన్న, ఇస్సాపల్లి మాజీ సర్పంచి తంబూరి శ్రీనివాస్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సంకరి రంగన్న, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ బట్టు నరేందర్, నాయకులు అబ్దుల్ నయూమ్, అంకాపురం గంగారెడ్డి, అల్లూరి గంగారెడ్డి, పెద్దకాపు రవి, అక్బర్ అలీ, నారాయణ పాల్గొన్నారు.

బాద్గుణలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నందిపేట్ : పంటల సాగుకు 24 గంటల విద్యుత్తు సరఫరాపై హర్షం వ్యక్తం చేస్తూ నందిపేట్ మండలం బాద్గుణ గ్రామంలో సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సీఎం చంద్రశేఖర్ రావు, ఎంపీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వాల పాలనలో రైతాంగానికి విద్యుత్తు సరఫరా అస్తవ్యస్తంగా ఉండేదని కరెంటు కోసం పగలు, రాత్రి ఎదురుచూసినా చాలీచాలని సరఫరా అందేదన్నారు. రైతాంగం ఇబ్బందులు దూరం చేయడానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏకంగా 24 గంటల సరఫరా ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు బోజన్న, టీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రెమ్మ ప్రభాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాపై హర్షం

నందిపేట్ రూరల్ : రైతుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంపై టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నక్కల భూమేశ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉల్లి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెల్మల్ రాజన్న సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నిరంతరంగా 24 గంటలు విద్యుత్తు సరఫరా చేయడంతో తెలంగాణ రాష్ట్రం దేశ చరిత్రలో నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప మాలధారుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు

మాక్లూర్ : మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు నూతన సంవత్సరం సందర్భంగా మాక్లూర్‌లోని శ్రీరామాలయం నుంచి మాదాపూర్‌లోని రామాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తిగీతాలు ఆలపించారు. ప్రతి సంవత్సరం రెండు గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు సామూహికంగా వెళ్లి అయ్యప్పగుట్టపైన ఉన్న స్వామి చిత్రపటానికి పూజలు చేసి హారతి ఇస్తామని గురుస్వాములు ప్రహ్లాద్‌గౌడ్,గంగారం తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, తిర్మల్‌రావు, సద్గుర్, రవీందర్, అనుగు గంగాధర్, భోజన్న, శ్రీనివాస్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేయాలి

ఆర్మూర్ టౌన్ : గత ప్రభుత్వాల పాలనలో కంటే తెలంగాణ ప్రభుత్వ పాలన మార్పు కనిపిస్తుందని విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని మానవ హక్కుల సంఘం సభ్యులు గన్నారపు శంకర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆయా రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పీజీ విశ్వవిద్యాలయాలు, సూపర్ స్పెషాలిటీ దవాఖానలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను విద్యావంతులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేసి రాష్ట్ర పురోగాభివృద్ధికి పాటుపడాలన్నారు.

ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : ఆర్మూర్ నియోజకర్గంలోని ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఆదివారం రాత్రి 12 గంటలకు నూతన సంవత్సరానికి స్వాగతం పలికే వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పటాకులు కాలుస్తూ యువకులు సందడి చేశారు. సోమవారం ఉదయం ఆర్మూర్‌లోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శివకుమార్ కేక్ కట్‌చేసి పోలీసు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్మూర్ సీఐ కామిశెట్టి సీతారాం, ఆర్మూర్ రూరల్ సీఐ నర్సింహాస్వామి, భీమ్‌గల్ సీఐ రమణారెడ్డి, ఎస్సైలు యాకుబ్, గోపి, వారాణాసి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంతి, మానస, భాషిత హైస్కూళ్లలో...

మండలంలోని పెర్కిట్ గ్రామంలోని కాంతి హైస్కూల్, భాషిత హైస్కూల్, మామిడిపల్లి గ్రామంలోని మానస పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పాఠశాల కరస్పాండెంట్లు కాంతి గంగారెడ్డి, మానస గణేశ్, భాషిత పోలపల్లి సుందర్, కాంతి డైరెక్టర్ హిమారాణిరెడ్డి, మానస హైస్కూల్ పరిపాలనాధికారిణి మానస పద్మ, ఉపాధ్యాయ బృందాలు పాల్గొన్నారు.

శాంతి భద్రతలను కాపాడాలి

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ పట్టణంతో పాటు గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడాలని ఎస్‌హెచ్‌వో సీతారాం అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని



డివిజన్ సిబ్బందితో ఏసీపీ శివకుమార్



కేక్ కట్ చేస్తున్న ఎస్‌హెచ్‌వో సీతారాం

పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఎస్‌హెచ్‌వో సీతారాం సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీజీపీ ఉత్తర్వుల మేరకు సిబ్బంది ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని, శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు. ఈ వేడుకల్లో ఎస్సైలు యాకుబ్, గోపి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నందిపేట్ రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వెల్మల్ గ్రామంలోని జీవనన్న యువసేన ఆధ్వర్యంలో యువకులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జీవనన్న యువసేన నాయకుడు కేజీ సురేశ్, నవయుగ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కేదారేశ్వర ఆశ్రమంలో..

నందిపేట్ : మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సోమవారం ఉదయం కేదారేశ్వర ఆశ్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం నిర్వహించారు. గుత్ప సమీపంలోని అపురూప వెంకటేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని విశాఖనగర్ కాలనీ, రమా సత్యనారాయణ స్వామి ఆలయ కమిటీని నూతనంగా ఎన్నుకొని సోమవారం ప్రమాణ స్వీకారం చేసినట్లు కాలనీ శాశ్వత అధ్యక్షుడు గంగారెడ్డి తెలిపారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా రాజేశ్వర్, లక్ష్మీనర్సయ్య, కోశాధికారిగా రాజేందర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కాలనీ సమస్యల పరిష్కారానికి అలాగే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రమాణం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, విశాఖనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

మాక్లూర్ : సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26వ తేదీన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న తీర్పునూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని జిల్లా ఇఫ్టూ ప్రధాన కార్యదర్శి దాసు అన్నారు. దేశంలో, రాష్ట్రంలో వివిధ క్యాటగిరీలో పనిచేస్తున్న కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేస్తూ ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి కార్మికుల కష్టాలు కనపడడం లేదని అన్నారు. నాయకులు సూర్యశివాజీ, గంగారాం, పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దెశెట్టి సాయరెడ్డి, రాజేశ్వర్, గంగాధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇఫ్టూ ప్రధాన కార్యదర్శి దాసు

అద్దె భవనంలోనే గ్రంథాలయం

నిర్మాణం పూర్తికాని గ్రంథాలయ భవనం



మాక్లూర్ : గ్రంథాలయాలు మనుషుల జీవితాలను మార్చే ఆధునిక దేవాలయాలని చెబుతారు.. అజ్ఞానాన్ని తొలగించి , విజ్ఞానాన్ని పది మందికి పంచి వారిని ఉత్తములుగా తీర్చే గ్రంథాలయాల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది..గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు విజ్ఞానం పంచే గ్రంథాలయం అరకొర సౌకర్యాలతో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలో 30 ఏళ్లుగా శాఖ గ్రంథాయలం అద్దె భవనంలో కొనసాగుతుండడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 1986లో అప్పటి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో విజ్ఞానాన్ని పెంపొందించేదుకు 'తెలుగు విజ్ఞాన కేంద్రం' పేరుతో ప్రతి మండలంలో శాఖా గ్రంథాలయం ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి మండల కేంద్రంలో శాఖా గ్రంథాయలం అద్దె భవనంలోనే కొనసాగుతోంది. కేవలం రెండు గదుల్లోనే గ్రంథాలయ నిర్వహణ జరుగుతుండడం గమనార్హం. దిన,వార పత్రికలతో పాటు పక్షం, మాసపత్రికలు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. గతంలో సర్పంచులు శాఖా గ్రంథాలయం శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టినా నిధుల లేమి కారణంగా నిలిచిపోయింది. టీడీపీ పాలనలో గ్రంథాలయాల ఏర్పాటు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాం వరకు వాటి నిర్మాణం పూర్తికాలేదంటే అప్పటి పాలకుల పనితీరు ఎలాగుందో ఇట్టే తెలుస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు గ్రంథాలయ భవన

అర్ధాంతరంగా నిలిచిన నూతన భవన నిర్మాణం

నిర్మాణానికి రెండు లక్షల నిధులు మంజూరు చేశారు. ప్రభుత్వ పాఠశాల పక్కన గ్రామస్తులు ఉచితంగా స్థలాన్ని కేటాయించారు. సంబంధిత కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా పనులు చేసి పిల్లర్లు స్లాబు వేసి చేతులు దులుపుకున్నారు. మండల బీఆర్‌జీఎఫ్ నుంచి రూ.లక్ష మంజూరు చేయగా, మూడేళ్ల తర్వాత మళ్లీ పనులు మొదలు పెట్టారు. అసంపూర్తిగా ఉన్న భవనానికి కిటికీలు బిగించి, ప్రహరీ నిర్మించి నిధులు సరిపోకపోవడంతో మధ్యలోనే నిలిపివేశారు. దశాబ్దాలు గడుస్తున్నా భవనం మాత్రం పూర్తి కాలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని మండల కేంద్రం ప్రజలు కోరుతున్నారు.

ప్రజాప్రతినిధులు స్పందించాలి



గ్రంథాలయ భవనం అద్దె భవనంలో కొనసాగుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శాశ్వత భవనం మధ్యలోనే ఆగి పోయింది. అరకొర సౌకర్యాలు, ఇరుకు గదుల్లోనే పాఠకులు కూర్చొని చదువుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి నిధులు మంజూరు చేయాలి.

-సోమలి కార్తిక్

భవన నిర్మాణం పూర్తి చేయాలి



మారుమూల గ్రామాల్లో గ్రంథాలయాలు లేక విద్యార్థులు, పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో అన్ని సౌకర్యాలతో గ్రంథాయల భవనం ఉంటే బాగుంటుంది. జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. అధికారులు,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసువెళ్లి భవనం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలి.

-అర్గుల రాజేందర్

బాల్కొండ

ntnews.com ntnizamabad.com

రైతుల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

ఏర్గట్ల : రైతుల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజ పూర్ణానందం అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో రైతులు అన్ని విధాలుగా కష్టాలపాలయ్యేరే తప్ప అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత కేసీఆర్ రైతులపై దృష్టి సారించి నూతన సంవత్సర కానుకగా 24 గంటల నిరంతర విద్యుత్తును ఇవ్వడం రైతులపై ఉన్న ప్రేమ అని అన్నారు. మండలంలోని బట్టాపూర్, తడ్‌పాకల్, గుమ్మిర్యాల్, దోంచంద, తాళ్లరాంపూర్ సబ్‌స్టేషన్‌లకు లోవోల్టేజీ సమస్య నివారించడానికి మిషన్‌భగీరథ వైస్ చైర్మన్, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అదనపు ఫవర్ ట్రాన్‌ఫార్మర్లు మంజూరు చేశారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లింగా రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సహదేవ్, గుమ్మిర్యాల్ లిఫ్టు చైర్మన్ సత్యం రెడ్డి, ఉప సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, నాయకులు జైనొద్దీన్, రాములు, పెద్దకాపు శ్రీనివాస్, దేవన్న యాదవ్, అశిరెడ్డి శ్రీనివాస్, అశోక్, అస్రఫ్, రాజేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్లలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

24 గంటల విద్యుత్తు చారిత్రాత్మకం

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వడం చరిత్రాత్మకమని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్క గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్తు రైతాంగానికి కేసీఆర్ ప్రభుత్వం నూతన సంవత్సర వేళ అందించిన కానుక అన్నారు. మూడు సంవత్సరాల్లో తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 24 గంటలు విద్యుత్తు ఇవ్వడం దేశానికే ఆదర్శమన్నారు. రైతుల కోసం 24 గంటల విద్యుత్తు అందిస్తున్నందుకు సీఎం కేసీఆర్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి మండల ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

నందీశ్వరాలయంలో అన్నదానం

భీమ్‌గల్ : మండల కేంద్రంలోని నందీశ్వరాలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నందీశ్వరా యూత్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉదయం ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

భీమ్‌కారేగావ్ సైనికులకు నివాళులు



నివాళులర్పిస్తున్న యునైటెడ్ ఫోరం నాయకులు

మోర్తాడ్ : మాల కులాల యునైటెడ్ ఆధ్వర్యంలో భీమ్‌కారేగావ్ సైనికులకు సోమవారం నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఫొటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల కులాల యునైటెడ్ ఫోరం అధ్యక్షుడు రాములు, మాస్త దయానంద్ మాట్లాడుతూ అంబేద్కర్ సైతం సైనికుల త్యాగాలకు గుర్తుగా నిర్మించిన స్తూపం వద్ద నివాళులు అర్పించే వారన్నారు. కార్యక్రమంలో అనంత్‌రావు, పద్మారావు, మోహన్, లక్ష్మణ్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెళ్లిరోజు వేడుకలు



పూజలు చేస్తున్న యువసేన నాయకులు

బాల్కొండ : మండలంలోని కిసాన్‌నగర్‌లో సోమవారం ప్రశాంత్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వేణుగౌడ్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్

మోర్తాడ్: ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డికి ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్‌తో కలసి మోర్తాడ్ తహసీల్దార్ సూర్యప్రకాశ్ సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సరంలో రెవెన్యూ పరంగా సమస్యలన్నీ పరిష్కరించేందుకు ముందుంటామని చెప్పారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్డీవో, తహసీల్దార్లు

నూతన సంవత్సర వేడుకలు

బాల్కొండ : మండల కేంద్రంలోని కేజీబీవీలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం నిర్వహించారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2018 ఆకృతిలో ప్రదర్శన చేశారు. విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ చైతన్యశాంతి అభినందించారు.

దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు

ముప్కాల్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంతో పాటు వి విధ గ్రామాల్లో భక్తులు ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. మండల కేంద్రలోని పడిలేచిన మర్రిచెట్టు వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.



ముప్కాల్ పడి లేచిన చెట్టు వద్ద

మోర్తాడ్ / భీమ్‌గల్‌లో..

మోర్తాడ్/భీమ్‌గల్ : మండలంలో నూతన సంవత్సరం సంధర్బంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప ఆలయంలో ఎంపీపీ కొండగోదావరి, ప్రకాశ్‌గౌడ్ దంపతులు అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు.

వేల్పూర్‌లో...

వేల్పూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటాలాడాయి. సోమవారం మిషన్ భగీరథ వైస్ చైర్మన్,బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా టీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగుల్ల రాములు, యూత్ విభాగం మండల అధ్యక్షుడు పెంటర్ సత్యం, పురుశోత్తం పాల్గొన్నారు.

ఏర్గట్లలో..



ఏర్గట్లలో..

ఏర్గట : మండల కేంద్రంలోని కేజీబీవీలో నూతన సంవత్సరం వేడుకలను సోమవారం నిర్వహించారు. కేక్ కట్ చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌వో సంధ్య, సీఆర్టీలు, హారతీ, అమల, వీణ, లలిత, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఎస్సారెస్పీలో తగ్గుతున్న నీటిమట్టం

మెండోరా : మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాలువలకు నీటి విడుదల కొనసాగుతుండడంతో రిజర్వాయర్‌లో నీటిమట్టం క్రమంగా తగ్గుతోందని ఏఈఈ మహేందర్ తెలిపారు. గుత్ప ఎత్తిపోతల పథకాలకు 315, ప్రధాన కాలువలు కాకతీయకు 5500, సరస్వతీ కాలువకు 500, లక్ష్మి కాలువకు 250 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమ ట్టం 1091 అడుగులు 90.313 టీఎంసీల కాగా సోమవారం సాయంత్రానికి 1076.40 అడుగులు 43.201 టీఎంసీల నీటి నిల్వ ఉందని ఏఈఈ తెలిపారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 1087.70 అడుగులు 75.465 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

జెన్‌కోలో కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

మండలంలోని పోచంపాడ్ గ్రామంలో ఉన్న తెలంగాణ జెన్‌కో కేంద్రంలో మూడు టర్బయిన్లతో విద్యుదుత్పత్తి చేస్తున్నట్లు డీఈ ఓఅండ్ ఎమ్ జె.శ్రీనివాస్ సోమవారం తెలిపారు. విడుదలవుతున్న నీటితో 16.95 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్నామన్నారు. ఈ సీజన్‌లో 21.9763 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి చేశామన్నారు.

చర్చి పునరుద్ధరణకు భూమిపూజ



మాట్లాడుతున్న ఎంపీపీ అర్గుల రాధ

ముప్కాల్ : మండల కేంద్రంలో సోమవారం ముప్కాల్ చర్చి పునరుద్ధరణ పనులకు సోమవారం బాల్కొండ ఎంపీపీ అర్గుల రాధ భూమి పూజ చేశారు. పునరుద్ధరణ పనులకు రూ.5 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి క్రైస్తవులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమి పూజ అనంతరం ప్రశాంత్‌రెడ్డికి 26వ వివాహ శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ ముస్కు భూమేశ్వర్, ఎంపీటీసీ సభ్యులు చిల్కగోపాల్, వార్డు సభ్యులు గద్దల రమేశ్, గద్దల శ్రీధర్, గైని మాణిక్యం, గైని చిన్నయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

ముప్కాల్ : మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే అంగడి బజారు సంతలో ఆర్మూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు పోశెట్టి తెలిపారు. వారాంతపు సంతకు సమీపంలో ఉన్న అంబేద్కర్ భవన్‌లో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పెండెం జీవన్, చాకులింగం తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా జీపీ భవన నిర్మాణ పనులు

వేల్పూర్ : మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జీపీ భవనం పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఎన్‌ఆర్ ఈజీఎస్ ద్వారా జీపీ నూతన భవనానికి రూ.13లక్షలు నిధుల మంజూరయ్యాయి. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన జీపీ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి విన్నవించిన వెంటనే నిధులు మంజూరు చేశారని సర్పంచి వేముల పద్మ అన్నారు. నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

భీమ్‌గల్ : మండలంలోని గోన్‌గొప్పుల గ్రామంలో భీమ్‌గల్ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచి కొమ్ము నరేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి స్వామినాయక్, మొండి భూమేశ్వర్, వైద్య బృందం పాల్గొన్నారు.

కాలభైరవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి



వావర్‌స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్, నాయకులు

రామారెడ్డి : ప్రజలు నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం రామారెడ్డి మండలం ఇసన్నపల్లిలోని శ్రీకాలభైరవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేకును కట్ చేశారు. ఎస్పై వినయ్‌కుమార్ ఎమ్మెల్యేకు కేక్‌ను తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతుల కోసం ఉచితంగా 24 గంటల కరెంట్‌ను అందజేస్తున్నారని అన్నారు. రైతు కుటుంబాల్లో సంతోషాన్ని నింపడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. అన్ని కుల వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు, మండల ధ్యక్షుడు రాజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దశరథ్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సతీశ్‌గుప్తా, సర్పంచి శైలజ శ్రీనివాస్, ఎంపీటీసీలు యాదగిరి, లత, ఉప సర్పంచి నర్సారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు భూంరెడ్డి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

వావర్‌స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

నిజాంసాగర్, నమస్తే తెలంగాణ : జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్‌రాజు కలిసి శబరిమల వెళ్తున్న మార్గంలో వావర్‌స్వామిని సోమవారం దర్శించుకున్నట్లు తెలిపారు. స్వామిని దర్శించుకుని రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. వారితో పిట్లం ఎంపీపీ రజినీకాంత్‌రెడ్డి, జుక్కల్ నాయకులు సాయాగౌడ్, సురేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

'తెలుగే వెలుగు' శతకం రచయితకు సన్మానం



రచయిత పెద్దపూడి రవిని సన్మానిస్తున్న కాలనీవాసులు

బోధన్, నమస్తే తెలంగాణ : బోధన్ పట్టణ శివారు ఆచన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వినాయక్‌నగర్ కాలనీలో 'తెలుగే వెలుగు' శతకం రచయిత పెద్దపూడి రవికి సోమవారం ఘనంగా సన్మానం జరిగింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పెద్దపూడి రవి రచించిన ఈ శతకాన్ని ఆ మహాసభలకు సంబంధించిన ఒక వేదికపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆవిష్కరించిన విషయం తెలిసిందే. పెద్దపూడి రవిని వినాయకనగర్ కాలనీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో వినాయక్‌నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు కేపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపూడి రవి రచించిన పుస్తకాన్ని ప్రపంచ తెలుగు మహాసభల్లో డిప్యూటీ సీఎం ఆవిష్కరించడం తమ కాలనీకి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కాలనీ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రాంపుల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు కేవీ సత్యనారాయణ, కార్యదర్శి ఆదినారాయణరెడ్డి, కోశాధికారి సుబ్బారెడ్డి, కాలనీవాసులు అభినందించారు

సెలవుల్లో విద్యార్థులను బాసర తీసుకువెళ్తాం



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : డిచ్‌పల్లి మానవతా సదన్ విద్యార్థులను సంక్రాంతి సెలవుల్లో బాసర పుణ్య క్షేత్రానికి తీసుకు వెళ్తామని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మానవతా సదన్‌లో నూతన సంవత్సర వేడుకలకు సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బాసర అమ్మవారి దర్శనం అనంతరం విద్యార్థులను అలీసాగర్‌లో బోటింగ్ చేయిస్తామన్నారు. మానవతా సదన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తున్నామని, విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ దంపతుల తో పాటు విద్యార్థులు కేక్‌ను కట్ చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలను ఆయన తిలకించారు. కార్యక్రమంలో ఎన్సీఎల్‌పీడీ సుధాకర్‌రావు, సదన్ కేర్ టేకర్ రమేశ్, హెల్పింగ్ హోర్ట్స్ సొసైటీ సభ్యులు రమణారెడ్డి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రతో షిరిడీకి బయలుదేరిన భక్తులు

మద్నూర్ : మండల కేంద్రానికి చెందిన నలుగురు సాయి భక్తులు సోమవారం పాదయాత్రగా షిరిడీకి బయలుదేరి వెళ్లారు. మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు చేసి బయలుదేరి వెళ్లారు. డెగ్లూర్ వరకు వెళ్లి అక్కడి నుంచి షిర్డికి వెళ్లే సాయిభక్తుల దిండిలో కలిసి వారితో వెళ్తామని తెలిపారు. డెగ్లూర్ నుంచి సుమారు రెండు వందల మంది భక్తులు సాయి పల్లకీని తీసుకొని బయలుదేరి వెళ్లారు. సుమారు 500 కిలోమీటర్ల పాదయాత్రతో సంక్రాంతి వరకు అక్కడికి చేరుకుంటామని భక్తులు తెలిపారు. మండల కేంద్రం నుంచి బయలుదేరి వెళ్లిన వారిలో సురేశ్, ప్రకాశ్, శివకుమార్, లక్ష్మణ్, ఉన్నారు. గ్రామస్తులు వీరికి వీడ్కోలు పలికారు.

'తెలంగాణ గుండె చప్పళ్లు' మన పాటలు



అందేశ్రీని సన్మానిస్తున్న చైతన్య పాఠశాల బృందం

కామారెడ్డిరూరల్ : మన జానపదగీతాలు తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించే గుండె చప్పుళ్లు అని ప్రముఖ కవి అందేశ్రీ అన్నారు. సోమవారం ఆయన కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డిలోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో కొత్త సంవత్సరం సందర్భంగా విద్యార్థులతో గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పటి నైజాం పాలన నుంచి మొదలు కొని ఇప్పుడు మన స్వరాష్ట్ర పాలన వరకు మన ప్రతి సంస్కృతిని గుర్తు చేసేవి ఒక్క జానపదాలు మాత్రమే అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌రావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు విష్ణుకిషోర్, రాజేందర్‌రెడ్డి, టీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సమిత్రానంద్, టీపీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

టీయూలో శౌర్య దివస్



కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో సోమవారం అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 200 ల సంవత్సరాలు పూర్తి చేసుకున్న పూణే సమీపంలోని కోరేగాం పోరాటాల విజయోత్సవ శౌర్య దివస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ 01-01-1818 విజయోత్సవ గాధాలను యూనివర్సిటీలో గుర్తు చేసుకుంటూ శౌర్య దివస్ ఉత్సవాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో దీరజ్, ప్రవీణ్, ఉదయ్, జగన్, అశోక్, భాస్కర్, దినేశ్, వినోద్, అవినాశ్, శేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

SENIOR INTER



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత



B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data ($\bar{x}$) = $\frac{\textit{sum of the observations}}{\textit{number of observations}}$

Mean of grouped (Discrete) data ($\bar{x}$) $=\frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = $N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean ($\bar{x}$) = $\frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is

$M = (\frac{11+1}{2})^{th}$ observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

$M.D = \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ = $\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ = $\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20-30	30-40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

$M.D. = \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL
MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-companies	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



తెలంగాణ యూనివర్సిటీలో సీఎం చిత్రపటానికి విద్యార్థుల పాలాభిషేకం



ఇందల్వాయిలో...



బోధన్ అంబేద్కర్ చౌరాస్తాలో సీఎం కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే షకీల్ చిత్రపటానికి....

- వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా ప్రారంభ వేళ
- ఆనంద డోలికల్లో అన్నదాతలు
- జిల్లావ్యాప్తంగా సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు

'పవర్'ఫుల్.. మురిసేను దిల్!

వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్తు సరఫరా అవుతుండడంతో అన్నదాతల ముఖాలు వెయ్యి ఓల్టుల కాంతితో వెలిగిపోతున్నాయి. టీఆర్ఎస్ సర్కారు 'పవర్'ఫుల్ అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కీర్తిస్తున్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతు బాంధవుడంటూ వేనోళ్ల పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అభిమానం చాటుతున్నారు. పంటల సాగు కోసం 24 గంటల కరెంటు సరఫరా ప్రక్రియ ప్రారంభమైన సందర్భాన్ని సోమవారం జిల్లా రైతాంగం ఓ వేడుకలా నిర్వహించుకుంది.



రెంజల్ శివారులో పంట పొలం వద్ద...



ఆర్మూర్ మండలం పెర్కిట్‌లో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న టీఆర్ఎస్ నాయకులు, రైతులు



సిరికొండలో...



నవీపేట్‌లో...



కోటగిరి సబ్‌స్టేషన్‌లో...



జక్రాన్‌పల్లిలో...



నందిపేట్ మండలం బాద్గుణలో...

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - బి$_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - బి$_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. క్రైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్విక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరుగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్విక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

ఇందూరు సిటీ

ntnews.com ntnizamabad.com

టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేశ్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెనిగళ్ళ సురేశ్, సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు గిరిబాబు, లింబాద్రి, అరవింద్, భిక్షపతి, చందర్, ఫారుఖ్ పాల్గొన్నారు.

టీఎస్సీ ఎస్టీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేశ్ సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సంతోష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు స్వామినాయక్, ప్రధాన కార్యదర్శి సంగీత్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ నాయక్, ప్రభాకర్, సుధాకర్, అమర్ సింగ్, లక్ష్మణ్, ప్రకాశ్ పవార్ పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ దవాఖానల బంద్

ఖలీల్‌వాడీ: జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు మంగళవారం ప్రైవేటు దవాఖానలను బంద్ నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ కౌలయ్య, కార్యదర్శి డాక్టర్ భూమ్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బ్రిడ్జి కోర్సుల ఏర్పాటును వ్యతిరేకిస్తూ పలు ప్రధానమైన డిమాండ్లతో దేశవ్యాప్తంగా ఈ దవాఖానల బంద్ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రైవేటు దవాఖానలను మూసి ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

కోటగల్లి మార్కండేయ ఆలయంలో..

వినాయక్‌నగర్: నగరంలోని కోటగల్లి మార్కండేయ ఆలయంలో 14వ డివిజన్ కార్పొరేటర్ లత అంతిరెడ్డి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ప్రముఖ వ్యాపార వేత్త ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాలం రాజు, కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

బ్లూచిప్ కార్పొరేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో..



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సభ్యులు

బ్లూచిప్ కార్పొరేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ సెంటర్, సీనియర్ సిటిజన్ జిల్లా, తాలుక అధ్యక్షకార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో సభ్యులు, మేనేజర్ సంపత్, సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జికి శుభాకాంక్షలు

నిజామాబాద్ లీగల్: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా జడ్జి కె. సుజనకు జిల్లా సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాదన్నగారి మధుసూదన్‌రావు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ.. నేర నియంత్రణతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సాంకేతికతను ఉపయోగించుకుంటే నేరస్తులను వారు చేసిన నేరాలను గుర్తించడం సులువు అవుతుందని తెలిపారు.



ఇన్‌చార్జి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎంహెచ్‌వో



తహసీల్దార్ యూనియన్ ఆధ్వర్యంలో..



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిషనర్

జిల్లా అభివృద్ధికి పాటుపడాలి

కలెక్టరేట్: ప్రతి ఒక్కరూ జిల్లా అభివృద్ధికి పాటుపడాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డికి సోమవారం పలువురు శుభాకాంక్షలు తెలిపారు. బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇన్‌చార్జి కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రమణస్వామి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుత్ప ప్రసాద్, రవికుమార్, రాజు, శ్రీనివాస్, అంబటి నర్సయ్య, చంద్రశేఖర్, వినోద్, అనిల్ పాల్గొన్నారు. లటీఎస్‌టీఎఫ్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఎస్‌టీఎఫ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కృపాల్‌సింగ్, సభ్యులు నరసింహస్వామి, సతీశ్, సదానంద్ పాల్గొన్నారు. అదేవిధంగా కలెక్టరేట్‌లోని ఏఎస్సై విఠల్ కలెక్టర్ రవీందర్‌రెడ్డికి శుభాకంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి దంపతులు



శుభాకాంక్షలు తెలుపుతున్న డీపీఆర్‌వో సిబ్బంది



రెవెన్యూ అధికారులు..



టీఎస్‌టీఎఫ్ ఆధ్వర్యంలో..



టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో..

ప్రముఖులకు స్నేహ సొసైటీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఎల్లమ్మగుట్ట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్నేహ సొసైటీ వికలాంగ విద్యార్థులు జిల్లా ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్ధయ్య ఆధ్వర్యంలో ఇన్‌చార్జి కలెక్టర్‌ను సోమవారం కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం సీపీ కార్తికేయను, నగర మేయర్ ఆకుల సుజాతను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హెచ్ఐవీ నివారణ ప్రాజెక్టు సిబ్బంది ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో స్నేహ టీఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధయ్య, మేనేజర్ మోయిజ్, జీఎన్ఎం వసంత, కౌన్సిలర్ స్రవంతి, ఎంఎస్ఈ విజయ్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



మేయర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థులు



కేక్ కట్ చేస్తున్న సిబ్బంది

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్లమ్మగుట్ట: వాసవి క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మాజీ అధ్యక్షుడు చిదుర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా నవీన్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా బొందుగల శ్రావణ్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. గవర్న ర్ విశ్వనాథం శ్రీనివాస్, ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకు ల వీరేశం, కొక్కొండ లక్ష్మీపతి, గుడిపల్లి రమేశ్, గాలి నాగరాజ్, మాదాని శ్రీధర్ గుప్తా, వలబుశెట్టి శ్రీనివాస్, కవిత, స్వరూప పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న సభ్యులు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN SHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20				ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్
మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

దశాబ్దాల కల నెరవేరింది..

తారు రోడ్డు విస్తరణ పనులు సాగుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ధర్పల్లి: దేశానికి స్వతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలైన మారుమూల గ్రామాలకు పూర్తి స్థాయిలో విశాలమైన తారు రోడ్డులు లేక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా రోడ్ల విస్తరణకు నోచుకోలేదు. తెలంగాణ ఆవిర్భావ పుణ్యామాని అద్దంలా తలతల మెరిసే తారు రోడ్డు వేస్తుండడంతో గ్రామాల ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మండలంలోని మద్దుల్ ఎక్స్ రోడ్డు నుంచి మద్దుల్ తండా, వాడి, హోన్నాజిపేట్ మీదుగా గడ్కోల్ వరకు రోడ్డు బాగా లేక చాలా ఎళ్ళుగా ప్రజలు నానా అవస్థలు పడ్డారు. రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కృషితో తెలంగాణ ప్రభుత్వం రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుండడంతో మద్దుల్ ఎక్స్ రోడ్డు నుంచి గడ్కోల్ ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణకు 16 కోట్ల రూ.లు మంజూరి అయ్యాయి. దీంతో పనులు సైతం కొనసాగి తారు వేస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డు కోసం నిధుల మంజూరి కృషి చేసిన రూరల్ ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



వాడి మూల మలుపు మీదుగా తారు రోడ్డు వేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం..



ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేసి తారు రోడ్డు వేయిస్తున్న ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. తారు రోడ్డు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం, ఇప్పుడు ఆ బాధలు తీరనునండడం చాలా ఆనందంగా ఉంది. రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి స్థాయిలో నాణ్యతో పూర్తి చేయాలని కోరుతున్నాం.

కర్క రమేశ్, వాడి వీడీసీ చైర్మన్

రోడ్డు బాధలు తీరాయి..



మద్దుల్ ఎక్స్ రోడ్డు నుంచి గడ్కోల్ ఎక్స్ రోడ్డు వరకు రూ. 16 కోట్లతో నూతనంగా తారు రోడ్డు వేస్తుండడంతో తమ ఇబ్బందులు తీరనున్నాయి. రోడ్డు బాగా లేక ఇన్నేళ్లుగా చాలా బాధలు ఎదుర్కొన్నాం. కంకర తేలిన రోడ్డులో ప్రయాణం చేయలేక, ప్రయాణం చేయడం తప్పక నానా తంటాలు పడుతూ గతుకుల రోడ్డుపై ప్రయాణం చేశాం. కానీ ఇప్పుడు ఆ ఇబ్బందులలను రాష్ట్ర ప్రభుత్వం దూరం చాలా సంతోషంగా ఉంది.

వై.భాస్కర్ వాడి గ్రామ వీడీసీ వైస్ చైర్మన్

బెల్టు షాపులను అరికట్టాలి

ధర్పల్లి: గ్రామాల్లో విచ్చలవిడిగా నెలకొన్న బెల్టు షాపులను అరికట్టాలని ధర్పల్లి కల్లు గీత కార్మికుల సంఘం కోశాధికారి లాలాగౌడ్ శ్రీనివాస్ కోరారు. గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాపులు నెలకొల్పడం ద్వారా కల్లు గీత కార్మికులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. అబ్కారీ అధికారులు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి గీత వృత్తిని రక్షించాలని కోరారు.

చర్చిలో దుస్తులు పంపిణీ

మోపాల్: నూతన సంవత్సరం పురస్కరించుకొని మండలంలోని బోర్గాం గ్రామంలో కల్వారీ జాస్ఫర్ చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్ఎస్ యువ నాయకుడు బాజిరెడ్డి జగన్ నిరుపేద క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెవ ఏసురత్నం, చర్చి పాస్టర్ ప్రదీప్‌కుమార్, డిస్ట్రిక్ కోఆపరేటివ్ మార్కెటింగ్ డైరెక్టర్ గొర్కంటి లింగన్న, సిరిపురం ముత్యం, రఘు, సాయిలు, ఈగ నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శౌర్య దివస్



నివాళులర్పిస్తున్న నాయకులు

వినాయక్‌నగర్: మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీమ కోరెగావ్ మహర్ వీరుల శౌర్య దివస్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో ఉన్న మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మారావు, సాయన్న, రాజారావు, దేవరాం, పోశెట్టి, భూమయ్య, నారాయణ పాల్గొన్నారు.

వాసవి సీనియర్ సిటిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

నిజామాబాద్ స్పోర్ట్స్: వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ నిజామాబాద్ మండలం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఏడాది కాలపరిమితి కోసం క్లబ్ కార్యవర్గ సర్వసభ్య సమావేశాన్ని బర్కత్‌పురలోని పెద్దరామమందిరలో నిర్వహించారు. ఏడాది నుంచి కార్యవర్గానికి అధ్యక్షుడిగా ఉన్న తాటి వీరేశం మళ్లీ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా బాలేషం, అంజయ్య, జగ్గయ్య, ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి గంగాధర్, కోశాధికారిగా ఎర్ర నర్సింలు, సహాయ కార్యదర్శిగా మాశెట్టి నర్సయ్య, భూమయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ధనపాల్ నర్సింహులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సుశీల, కె. మనోహర్, నరేందర్, చల్ల గంగాధర్, సత్తయ్య, సుదర్శన్, కిషన్, జి.వెంకటేశం, ముఖ్య సలహాదారులుగా డాక్టర్ మూఢ నాగభూషణం గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సన్మానించి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో గవర్నర్ విశ్వనాథం, మాదాని శ్రీదర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వాసవి వనిత కార్యవర్గం..

వాసవి వనిత ఇందూరు శాఖ నూతన కార్యవర్గంలో అధ్యక్షురాలిగా కాపర్తి సద్గుణ, కార్యదర్శిగా సాధన, కోశాధికారిగా బాశెట్టి అఖిలా, ఉపాధ్యక్షురాలుగా లత, డి. విజయలక్ష్మి, ఆర్.శిరీష, సంయుక్త కార్యదర్శిగా కృష్ణవేణి, చంద్రకళ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా రోహిణి, నిర్వహణ కార్యదర్శిగా శ్వేత, విజయ, సంధ్య, సరోజ, రేఖ, రేవతి, లలిత, ముఖ్య సలహాదారులుగా దొంతుల మనోరమ ఎన్నికయ్యారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో హన్మాన్ మందిరంలో ప్రధాన అర్చకుడు కూచి కిషన్‌పంతులు ఆధ్వర్యంలో క్లాసిక్ యూత్ క్లబ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కోడె అరుణ్, ఉపాధ్యక్షుడు సాగర్, కోశాధికారి కె. కిశోర్, కార్యదర్శి ఎం. ఓంప్రసాద్, హరీశ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లను పంపిణీ చేస్తున్న సభ్యులు

వినాయక్‌నగర్: శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా నగరంలోని రోడ్ల పక్క ఉన్న పుట్‌పాత్‌పై జీవనం సాగించే పేదవారికి దుప్పట్లను పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు తంగళ్లపల్లి శ్రీనివాస్ చారి, సభ్యులు మోహన్, సతీశ్, నగేశ్, శ్రీకాంత్, శ్రీనివాస్, గోవింద్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సుజాతపై దుష్ప్రచారాన్ని ఆపాలి

వినాయక్‌నగర్: ప్రొఫెసర్ సుజాతపై కొందరు నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆపాలని బహుజన విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ పెంటన్న అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజనులపై జరుగుతున్న కుల, మతతత్వ దాడులను వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో ప్రతాప్, గంగాధర్, రాజన్న, శంతన్, ప్రభాకర్, మైఖిల్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెంటన్న

బోర్గాంలో ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు

మోపాల్: మండలంలోని బోర్గాం గ్రామంలో గ్రామ రైతు సంఘం నాయకులు గ్రామ శివారులోని వ్యవసాయ బోరు బావుల వద్దకు వెళ్లి ఆటోమెటిక్ స్టార్టర్లను సోమవారం తొలగించారు. 24గంటల ఉచిత విద్యుత్తు రావడంతో ఆటోమెటిక్ స్టార్టర్ల అవసరం లేదని సాగు నీటిని వృథా చేయకూడదని భూగర్భజలాలు కాపాడాలని టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నాయకులు బోర్గాం శివారులోని సుమారు 500 బోరుబావుల వద్ద ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందగా తొలగించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సామ ముత్యంరెడ్డి, గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు ఈగ నర్సారెడ్డి, గుత్ప రఘు, మాజీ సర్పంచులు చిట్టి సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రన్న, అభిలాశ్, సొసైటీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, ఉన్నారు.

నేటి నుంచి గ్రామ సభలు

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని 18 గ్రామాల్లో మంగళవారం నుంచి గ్రామ సభలు సర్పంచుల అధ్యక్షతన నిర్వహించాలని రూరల్, మోపాల్ ఉమ్మడి మండలాల ఈవోపీఆర్డీ సుబ్రహ్మణ్యం కార్యదర్శులకు ఆదేశించారు. వివిధ ఎజెండా అంశాలపై చర్చించి తీర్మానాల నివేదికలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్' కోసం

ప్రణాళిక

- సమస్యల పరిష్కారానికి యాప్
- టాప్ టెన్‌లో ఉండేందుకు సమష్టిగా ప్రయత్నం



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయం


చెత్త బుట్టల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆర్మూర్ టౌన్ : కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్న 4041 పట్టణాలను పరిశుభ్ర పట్టణాలుగా మార్చడానికి ర్యాంకులు ఇచ్చేందుకు నిర్ణయం చింది. రాష్ట్రంలో ఎంపిక చేసిన మున్సిపల్స్ జాబితాలో ఆర్మూర్ మున్సిపల్‌ను చేర్చారు. ఎంపిక చేసిన మున్సిపాలి టీల్లో కేంద్రం నాలుగు వేల మార్కులకు గాను మూడు క్యాట గిరీల్లో పోటీలు నిర్వహిస్తోంది. ఢిల్లీ నుంచి వచ్చే ప్రత్యేక బృందం పట్టణాన్ని సందర్శించి మార్కుల గ్రేడింగ్ ఇస్తారు. దీనిలో భాగంగా పట్టణంలోని ప్రతి ఇంటి నుంచి, వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, దవాఖానలు, పాఠ శాలలు, కళాశాలల నుంచి చెత్తను కేవలం మున్సిపల్ వాహ నాలకు మాత్రమే అందించాలి. తడి చెత్తను ఆకుపచ్చ డబ్బాలో, పొడి చెత్తను నీలిరంగు డబ్బాలు వేయాలి. నివాస, నివాసేతర ప్రాంతాల్లో చెత్త బయట వేయకుండా పూర్తిగా నిషేధించాలి.

బయట చెత్త, బహిరంగ మల విసర్జనకు జరిమానా...

ఆరుబయట, కాలనీల్లో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినా, బహిరంగ మల విసర్జన చేసినా జరిమానా విధించేందుకు మున్సిపల్ యంత్రాంగం సిద్ధమవుతోంది. తడి,పొడి చెత్త బుట్ట లను ఇంటింటికి పంపిణీ చేసి చెత్తను మున్సిపల్ వాహనా ల్లోనే వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారి సర్వే చేపట్టి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రోత్సహించారు. ఇంత చేసినా చెత్తను బయట వేసి పరిసరాల శుభ్రతకు ఆటంకం కలిగించే వారిని, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేసే వారిని గుర్తించి రూ.500 జరిమానా విధించేలా నిర్ణయించారు. చెత్త ట్రాలీల ద్వారా సేకరించిన తడి చెత్తను డంపింగ్‌యార్డు పంపి అక్కడ సేంద్రియ ఎరువుగా మార్చేందుకు, పొడి చెత్తను డ్రైవేస్ట్ రిసోర్స్ సెంటర్(డీఆర్సీ)కి చేర్చి రీసైక్లింగ్ చేస్తారు.

సమస్యల పరిష్కారానికి కొత్త యాప్..

స్వచ్ఛ సర్వేక్షణ్ పేరిట రూపొందించిన యాప్ ద్వారా సమస్యల పరిష్కారానికి ఆర్మూర్ బల్దియా ప్రయత్నం ఆరంభిం చింది. డ్రైనేజీల్లో పూడిక తీయకున్నా, కుళాయిలు రాకపోయినా, ఇతర పారి శుధ్య సమస్యలపై యాప్‌కు వచ్చే సమ స్యలను 24 గంటల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్‌లో స్వచ్ఛత పేరిట యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని సమస్యలను ఫొటోతో పంపిస్తే పరి ష్కారం జరుగుతుంది.

వార్డుల వారీగా పర్యటన..

ప్రజలకు అవగాహన...

ప్రజలు, ప్రజాప్రతినిధులందరి భాగస్వా మ్యంతో స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవంతానికి మున్సిపల్ యంత్రాంగం నిర్ణయించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్ ఈ మేరకు కసరత్తు చేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యం సాధించేందుకు స్మార్ట్ ఫోన్ ఉన్న పట్టణ ప్రజలు స్వచ్ఛత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సమస్యను ఫొటోతో సహా వివరించేందుకు వారికి అవగాహన కల్పిస్తున్నారు. పట్ట ణంలో వార్డు ప్రజలు, పాఠశాల బృందం, దవాఖాన సిబ్బంది, ఫుట్‌పాత్ కార్మికులతో, మహిళ సంఘాలతో స్వచ్ఛత కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్, కమిషనర్ ఎ.శైలజ, వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, కౌన్సిలర్లతో కలిసి వార్డుల్లో పర్యటిస్తూ మహిళా సమాఖ్యల వారీగా, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వ్యాపా రస్తులకు, రోడ్ల వెంట చెత్త సేకరించే వారికి, స్కావేంజర్స్‌కు అన్ని వర్గాల వారితో సమావేశాలు ఏర్పాటు చేస్తూ అవగా హన కల్పిస్తున్నారు. పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజ లందరూ భాగస్వాములై స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నాలుగు వేల మార్కులు వచ్చేలా ప్రజల సహకారం కోరుతూ టాప్ టెన్‌లో ఉండేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కౌంట్‌డౌన్ షురూ..

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న స్వచ్ఛసర్వేక్షణ్ సర్వేకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 2017లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ దేశవ్యాప్తంగా 178వ ర్యాంకును దక్కిం చుకున్న నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మెరుగైన ర్యాంక్ కోసం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తోంది. నగర పా లక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో కార్యక్రమాలపై జనవరి 4 నుంచి 21 వరకు స్వచ్ఛ సర్వే క్షన్ కేంద్ర బృందాలు సర్వేలో చేయ్యనున్నాయి. స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే అఖిలా భారతీయ స్థాయిలో స్వచ్ఛత విష యంలో ప్రతి పట్టణంలో ర్యాంకింగ్ కేటాయిస్తారు. వచ్చే సంవత్సరం జరిగే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో 4,041 పట్టణాలు ఇండియా మొత్తంలో పాలుపంచుకుంటు న్నాయి. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛ తెలంగాణగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1400 మార్కులు డైరెక్ట్ అబ్జర్వేషన్ ద్వారా, 1400 మార్కులు సర్వీస్ లెవల్ ద్వారా వేస్తారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 2018లో భారతదేశంలో మొట్ట మొదటి సారిగా 40 కోట్ల ప్రజల్లో పరిశుభ్రత సర్వే నిర్వహిస్తు న్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద పరిశుభ్రత సర్వే. స్వచ్ఛ సర్వేక్షణ్ నగరాలకు వారి వారి స్థానాలను నిర్ణ యించే ప్రక్రియలో 3 రకాల పద్ధతులను పాటిస్తారు. నగర మున్సిపల్ విభాగం నుంచి సమాచారాన్ని సేకరి స్తారు. దానికి గాను 35 శాతం 1400 మార్కులు, నగర మున్సిపల్ విభాగం వారు అందించిన సమాచారాన్ని ప్రత్యేకంగా గమనించడం దీనికి గాను 30 అనగా 1200 మార్కులు, ప్రజల వద్ద నుంచి నగర మున్సిపల్ సేవల అభిప్రాయ సేకరణ దీనికి గాను 35 శాతం 1400 మార్కులు కేటాయిస్తారు. మొదటి 1400 మార్కుల్లో చెత్త సేకరణ, చెత్త తరలించడం, వేస్ట్ ప్రాసెసింగ్ డిస్పో సల్, పరిశుభ్రత బహిరంగ మల మూత్ర విసర్జన, కెపా సిటి బిల్డింగ్, ఐఈసీ ఆక్టివిటీస్, ఇన్నోవేషన్, ప్రత్యక్షంగా గమనించడానికి 1200 మార్కుల్లో 3 నుంచి 6 నివాస ప్రాంతాలను పరిశీలించడం, 3 నుంచి 5 పబ్లిక్/కమర్షి యల్ టాయిలెట్లను పరిశీలించడం, 2 నుంచి 4 పండ్లు, కూరగాయల మార్కెట్లు పరిశీలించడం, రైల్వే, బస్‌స్టేషన్ చుట్టు పక్కల 500 మీటర్లలో ఏరియా పరిశీలిస్తారు. ప్రజల స్పందనకు 1400 మార్కుల్లో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నగర పరిశుభ్రత గురించి ప్రశ్నిం చడం,. ప్రజల రద్దీ ప్రాంతాల్లో చెత్త డబ్బాల వాడకం, ఇంటి వద్ద తడి, పొడి చెత్త వేరు చేయడం, పబ్లిక్ టాయి లెట్స్ సంఖ్య పెంచడం, అందుబాటులో ఉండడం, నగర గృహాల సంఖ్య 10, స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేసుకో వడం, స్వచ్ఛత యాప్‌లో వచ్చే కంప్లైట్స్ నిర్ణీత సమ యంలో పరిష్కరిస్తారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో అంశాల గురించి అవగాహన లేదు అని తెలిపినా, తప్పుడు సమాచారం ఇచ్చినా, సరైన ఆధారాలు లేకపో యినా, నెగటివ్ మార్కులు వస్తాయని, దీని ద్వారా స్వచ్ఛత ర్యాంకింగ్ కోల్పోతారు. నిజామాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ అధికారులు స్వచ్ఛ సర్వేక్షణ్‌ను ప్రతిష్టా త్మకంగా తీసుకుని పని చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో స్వచ్ఛ తెలంగాణ నినాదాలు ప్రధాన రోడ్ల వెంట ఉన్న గోడలపై రాయించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవ గాహనకు కరపత్రాలు, పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. జిల్లా కేంద్రంలోని 50 డివిజన్లలో ప్రత్యేకంగా స్వచ్ఛ సర్వేక్షణ్‌పై నిర్దేశించిన యాప్‌ల డౌన్‌లోడ్, దానిపై స్పంద నకు అవగాహన కార్యక్రమాలను జోరుగా జరుగుతు న్నాయి. స్వచ్ఛత యాప్‌ను 3,600 పైగా ప్రజలు డౌన్ లోడ్ చేసుకుంటే సర్వేలో భాగంగా కేంద్రీయ స్థాయిలోనే నిర్వాహకులు ఫోన్లు చేసి దాని వివరాలను తెలుసుకుని మార్కులు వేస్తారు. చెత్తను తరలించే వాహనాల ముస్తాబు పూర్తయింది. చెత్తను డంపింగ్ యార్డులకు తర లించే విధానాన్ని ప్రైవేట్‌కు అప్పగించిన అధికారులు దానిని సర్వేకు ముందే ప్రారంభించేందుకు కసరత్తు చేస్తు న్నారు. మాస్‌గా రోడ్ల స్వీపింగ్ చెత్తను డంపింగ్ యార్డు లకు తరలించే ప్రక్రియ కొనసాగుతోంది. దానికి తోడు పెద్ద డ్రైనేజీలను క్లీనింగ్ ప్రక్రియను చేపట్టారు. పక్షం రోజుల్లో సర్వే ఉండటంతో స్వచ్ఛత పనులను పూర్తి చేసే దిశలో పని చేస్తున్నారు. ఇప్పటికే స్కూళ్లు, ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు, దవాఖానలు, షాపింగ్ మాల్స్ యాజమాను లతో సమీక్షలను నిర్వహించి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేశారు. ప్రతి రోజు ఉదయం అటెండె న్స్‌తో పాటు సాయంత్రం సమీక్ష సమావేశాలను నిర్వ హించి పనుల పురోగతి ఇతర చర్యల గురించి కార్పొరే షన్ అధికారులు సమీక్షలను నిర్వహిస్తున్నారు. ప్రతి వీధి, వాడలో అవగాహన సదస్సు ఒక వ్యాన్ పెట్టి చేయడం జరుగుతుందని, ప్రజలందరూ స్పందించాలని అధికారులు కోరుతున్నారు.



స్వచ్ఛ సర్వేక్షణ్ సక్సెస్‌కు కృషి చేస్తున్నాం...

పరిసరాల శుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. అందరూ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉపయోగిం చాలి. ఆరుబయట చెత్త వేయకుండా చెత్తను బల్దియా ట్రాలీల్లోనే వేయాలి. అలాంటప్పుడే స్వచ్ఛ సర్వేక్షణ్ విజయవంతం అవుతుంది. ఇందుకోసం ప్రతిరోజు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పి స్తున్నాం. అందరి సహకారంతో పనిచేస్తున్నాం.

- కశ్యప్ స్వాతిసింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్, ఆర్మూర్



యాప్ ద్వారా సమస్యల పరిష్కారం...

స్వచ్ఛత యాప్ ద్వారా సమస్యలు వివరిస్తే త్వరి తగతిన పరిష్కారం అవుతాయి. ఇప్పటికే చాలా మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం తెలియని వారికి మా సిబ్బంది వెళ్లి డౌన్‌లోడ్ చేసి ఇస్తున్నారు. ప్రజా సమస్యలను ఫొటోతో సహ పంపితే 24 గంటల్లో సమస్యను పరిష్కరిస్తాం. స్వచ్ఛ సర్వేక్ష ణ్‌లో లక్ష్యం సాధించేందుకు సహకరించాలి.

-ఎ.శైలజ, మున్సిపల్ కమిషనర్

తెల్లవార్లూ కొనసాగిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

- ఇందూరు జిల్లా వ్యాప్తంగా 122 కేసులు నమోదు

నిజామాబాద్ క్రైం : కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఏసీపీ మంత్రి సుదర్శన్ పర్యవేక్షణలో జిల్లాకేంద్రంలో 20 ప్రత్యేక టీంలతో పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ప్రధాన చౌరస్తాల వద్ద పికెట్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పూలాంగ్ చౌరస్తా, కంఠేశ్వర్, నెహ్రూపార్క్, న్యాల్‌కల్ రోడ్డు చౌరస్తా, వర్ని రోడ్డు చౌరస్తా, కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు, హైదరాబాద్ తదితర ఏరియాల్లో ట్రాఫిక్, సివిల్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఆర్మూర్, బోధన్ డివిజన్లలోనూ సంబంధిత ఏసీపీల ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడి పిన వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 122 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఆదివారం తెల్లవారు జామున 3 గంటల వరకు పోలీసులు తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు సుభాష్ చంద్రబోస్, వెంకటే శ్వర్లు, బుచ్చయ్య, నాగేశ్వర్‌రావు, పి.మధుతో పాటు అన్ని ఠాణాల ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

మోస్రా పీహెచ్‌సీ ఎదుట ఆందోళన

- గర్భంలో శిశువు చనిపోయిన ఉదంతం...
- వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం


దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న బాధితులు

వర్ని : మండలంలోని మోస్రా గ్రామంలో వైద్యుల నిర్లక్ష్యం తోనే మగ శిశువు గర్భంలోనే చనిపోయిందని తల్లిదం డ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సోమవారం మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆందోళన చేప ట్టారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... 2017, డిసెంబర్ 30న ఉదయం 10 గంటలకు మేకల పద్మను ప్రసూతి వైద్యం నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. స్టాఫ్‌నర్సు మాలిని, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఫార్మాసిస్టు కృష్ణ వైద్య పరీక్షలు జరిపారు. గర్భస్థ శిశువు హార్ట్‌బీట్ తగ్గుతోం దని మధ్యాహ్నం 2 గంటలకు వైద్య సిబ్బంది చెప్పడంతో హుటాహుటిన 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి, స్కానింగ్ తీసిన వైద్యులు గర్భిణికి సాధారణ ప్రసవం చేయడంతో మృత శిశువు జన్మించింది. గంట ముందే గర్భంలో శిశువు మృతి చెందినట్లు అక్కడ వైద్యులు తెలుపడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలు బాదుకున్నారు. అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో మృత శిశువును ఖననం చేశారు. ఇదిలా ఉండగా, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పనితీరును తప్పు పడుతూ, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబం మోస్రా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి సోమవారం తరలివ చ్చింది. వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సకా లంలో సరైన వైద్య సేవలు అందించలేకపోవడంతోనే గర్భంలో శిశువు మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. 30వ తేదీన వైద్య పరీక్షలు జరిపిన వైద్య సిబ్బందిని తొల గించాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు కదిలేది లేదని ఆరోగ్య కేంద్రం ఎదుట బైఠాయించారు. సంఘటన స్థలానికి ఎస్పీహెచ్‌వో విద్య చేరుకుని బాధి తులు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్య భరోసా ఇచ్చారు. వైద్యుడు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, ఇక్కడ వైద్యులను తొలగించి కొత్త సిబ్బందిని నియ మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆందోళన విరమించారు.









హ్యాపీ న్యూ ఇయర్

ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం, ఎంపీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీ గౌడ్ హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్, ఎంపీ కల్వకుంట్ల కవితను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.







సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన డిప్యూటీ కమిషనర్



డిప్యూటీ కమిషనర్‌ను సన్మానిస్తున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయాన్ని దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ సర్వీసెస్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన సాయినాథుని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మాణిక్య శర్మ వేద మంత్రోచ్ఛరణాల మధ్య అర్చనలు చేయించారు. ఆలయ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ సుదర్శన్‌రావు డీసీని సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, గంగాధర్, సంతోష్, అర్చకులు హరి, రాజు, శ్యాం , సిబ్బంది పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ ఎంపికలు

నిజామాబాద్ స్పోర్ట్స్: జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3న జిల్లా స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా సంఘం బాధ్యులు డి. సాయిలు, జి.ఎస్.జయపాల్ తెలిపారు. రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, యూత్ విభాగాల్లో తలపడేందుకు జిల్లా స్థాయిలో ఈ ఎంపికల ప్రక్రియను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా యూత్ బాలుర విభాగంలో 50, 56, 62, 69, 77, 85, 94, 94 కేజీల పై వ్యక్తిగత శరీర బరువుల కేటగిరిల్లో ఎంపికలుంటాయన్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో 44, 48, 53, 58, 63, 69, 75, 75 కేజీల పై శరీర బరువు కేటగిరిల్లో ఎంపికల ప్రక్రియ ఉంటుందన్నారు. దీంతో పాటు జూనియర్ మెన్ విభాగంలో 56, 62, 69, 77, 85, 94, 105, 105 కేజీల పై వ్యక్తిగత శరీరబరువు కేటగిరిల్లో ఎంపికలుంటాయన్నారు. అదే విధంగా ఉమెన్ విభాగంలో 48, 53, 58, 63, 69, 75, 90, 90 కేజీల పై వ్యక్తిగల శరీర బరువు కేటగిరిల్లో ఎంపికలు నిర్వహిస్తామన్నారు. 13 నుంచి 20 ఏళ్లలోపు ఉన్న కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారు ఈ ఎంపిల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. జిల్లా స్థాయిలో నెల 3న జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న స్ట్రాంగ్ జిమ్‌లో జిల్లా స్థాయి ఎంపికల ప్రక్రియ జరుగుతుందన్నారు. పైన తెలిపిన కేటగిరిల్లో బాలబాలికలకు వేర్వేరుగా స్నాచ్, క్లీన్ అండ్ జెర్క్ అంశాల్లో ఎంపికలు నిర్వహించి ఉత్తమ ప్రతిభను కనబర్చిన లిఫ్టర్లను ఎంపిక చేసి ఈ నెల 6 నుంచి 8 వరకు పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌కు పంపుతామన్నారు. మరిన్ని వివరాలకు 98480 60999, 98855 93416 నంబర్లను సంప్రదించాలన్నారు.

విధులను సక్రమంగా నిర్వర్తించాలి : సీపీ



సీపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్‌బీ సిబ్బంది



జిల్లా జడ్జికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీపీ

నిజామాబాద్ క్రైం: పోలీసులు విధులను సక్రమంగా నిర్వర్తించి అందరి మన్ననలు పొందాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్తికేయ శర్మ అన్నారు. నూతన సంవత్సరం వేడుకలను జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సీపీ కేక్ కట్ చేసి జిల్లా స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకన్న పిల్లలకు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న యువకులతో సీపీ సెల్ఫీ దిగారు. వేడుకల్లో డీసీపీ శ్రీధర్‌రెడ్డి, ఏసీపీ ఎం.సుదర్శన్, నగర సీఐ అల్లం సుభాశ్ చంద్ర బోస్, ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీకి పోలీసు సిబ్బంది, నాయకుల శుభాకాంక్షలు

కమిషనర్ ఆఫ్ పోలీస్ క్యాంప్ కార్యాలయంలో సీపీ కార్తికేయకు పోలీసు సిబ్బంది, పలు సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీపీ ముందుగా జిల్లా జడ్జీ కె.సుజనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్యాంప్ కార్యాలయంలో ఏడో బెటాలియన్ కమాండెంట్‌తో పాటు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కిషన్, సతీశ్ రెడ్డి, సభ్యులు, స్నేహ సొసైటీ నిర్వాహకుడు సిద్ధయ్య, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల సంఘం, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, డీసీపీ శ్రీధర్ రెడ్డి, ఆకుల రాంరెడ్డి, ఎన్ఐబీ, నిజామాబాద్ ఏసీపీ ఎం. సుదర్శన్, ఆర్మూర్ ఏసీపీ శివకుమార్, బోధన్ రఘు, ఎన్ఐబీ ఏసీపీ రవీందర్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, సిబ్బంది, నగర సీఐ ఎ.సుభాష్‌చంద్ర బోస్, ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది, ఎగ్జిబిషన్ సొసైటీ బాధ్యులు, పలు సంఘాల సభ్యులు సీపీ ని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

కలెక్టర్, సీపి, ఆర్డీవోలను కలిసిన రెడ్‌క్రాస్ బృందం

ఖలీల్‌వాడీ: నూతన సంవత్సర దినాన్ని పురస్కరించుకొని ఇన్‌చార్జ్ కలెక్టర్ రవీందర్‌రెడ్డి, ఆర్డీవో వినోద్‌ను సోమవారం రెడ్‌క్రాస్ కార్యవర్గం, ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్, ఆర్డీవోలకు పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ రాంచందర్, జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, రెడ్‌క్రాస్ కార్యదర్శి బుస్సా ఆంజనేయులు, రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, రవీందర్, పోచయ్య, నరసింహా ఉన్నారు.



పోలీసులకు కేక్ తినిపిస్తున్న సీపీ



యువకులతో సీపీ సెల్ఫీ



ఇన్‌చార్జి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రెడ్ క్రాస్ బృందం



సీపీకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవోస్ నాయకులు

నేడు ఏకచక్రేశ్వర శివ మందిరంలో హుండీ లెక్కింపు

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివమందిరంలో మంగళవారం ఉదయం 11 గంటలకు హుండీ లెక్కించనున్నట్లు ఆలయ ఈవో గింజుపల్లి వేణు, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలవార్ సాయినాథ్, ఆలయ ప్రధాన అర్చకుడు గణేశ్ శర్మలు తెలిపారు. గత మూడు నెలల క్రితం హుండీ లెక్కింపు జరిగిందని, తిరిగి మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ డైరెక్టర్లు, భక్తులు హాజరు కావాలని చైర్మన్ పాలవార్ సాయినాథ్, ఈఓ వేణులు తదితరులు కోరారు.

4 నుంచి ప్రాక్టికల్ తరగతులు

ఆర్మూర్ టౌన్ : బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సైన్స్ ప్రాక్టికల్ తరగతులు ఈ నెల 4 నుంచి నిర్వహిస్తున్నట్లు కో ఆర్డినేటర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 నుండి 21వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో తరగతులు ఉంటాయన్నారు. 4, 5, 6, 7 తేదీల్లో కెమిస్ట్రీ, 8, 9, 10, 11 తేదీల్లో ఫిజిక్స్/బాటనీ, 18, 19, 20, 21 జువాలజీ/బాటనీ తరగతులు నిర్వహిస్తామన్నారు. బీఎస్సీ సైన్స్ విద్యార్థులందరూ హాజరు కావాలని సూచించారు.

ఆర్మూర్‌లో శౌర్యదివస్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దళిత, బహుజన నాయకులు

ఆర్మూర్ టౌన్ : ఆర్మూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో శౌర్యదివస్ నిర్వహించారు. భీం కొరేగావ్ యుద్ధం జరిగి 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శౌర్యదివస్‌లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి దళిత, బహుజన నాయకులు పూలమాల వేశారు. నాయకులు మాట్లాడుతూ భీం కొరేగావ్ యుద్ధంలో 500 మంది మహర్ సైనికులు 25,000 మంది మరాఠ సైనికులను 12 గంటలకు పైగా యుద్ధం చేసి చంపడం జరిగిందన్నారు. మహర్‌ల పోరాట స్మృతిగా ప్రతీ సంవత్సరం జనవరి ఒకటో తేదీన శౌర్య దివస్ జరుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత, బహుజన నాయకులు గుమ్మడి చంద్రయ్య, కోల వెంకటేశ్, కొక్కెర భూమన్న, సాయిబాబాగౌడ్, నర్సారెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లాకు పోలీసు కిష్టయ్య పేరుపెట్టాలి



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి గోపి

ఎడపల్లి : తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా అసువులు బాసిన పోలీసుకిష్టయ్య పేరును కామారెడ్డి జిల్లాకు పెట్టాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్పల్లి ఎంపీపీ ఇమ్మడి గోపి కోరారు. మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం బోధన్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 5 లక్షల 52 వేల మంది ముదిరాజ్ కులస్తులు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా పూర్తిగా వెనకబడి ఉన్నారని అన్నారు. వీరిలో చైతన్యం తెచ్చి, ఆర్థికంగా రాజకీయంగా ఎదగడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజ్‌లు ఐక్యతతో రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం బీసీ డీ గ్రూపులో ఉన్న ముదిరాజ్‌లను ఏ గ్రూపులోనికి మార్చేలా ముదిరాజ్‌లు ఉద్యమించాలని అన్నారు. ముదిరాజ్‌లకు చేపల చెరువులపై హక్కులు కల్పించాలన్నారు. చేపల పెంపకం కోసం ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడం అభినందనీయమని అన్నారు. ముదిరాజ్‌ల హక్కుల సాధన కోసం గ్రామాల్లో ముదిరాజ్ జెండాలు ఎగరాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం బోధన్ నియోజకవర్గం అధ్యక్షుడు ఆత్మెల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గంగాప్రసాద్, కుర్నాపల్లి గ్రామ అధ్యక్షుడు క్రిష్ణ, సంఘం నాయకులు సుదర్శన్, గంగాధర్, నర్సయ్య, అబ్బులు, లక్ష్మణ్, సాయన్న, నర్సింలు, సుభాష్, నాగరాజు, నెల్లి రాజు, దూపల్లి రాములు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వేతన బాధ్యతలు హెడ్‌మాస్టర్లదే

రాష్ట్రంలో జిల్లాలోనే తొలిసారి అమలు

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ : మండల విద్యా వనరుల కేంద్రాల్లో ఉపాధ్యాయులు బోధనేతర విధుల్లో ఉండి అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఇస్తున్నారని, ఉపాధ్యాయులకు సక్రమంగా వేతనాలు అందాలంటే దాని బాధ్యతను హెడ్‌మాస్టర్లు స్వీకరించాలని జిల్లా విద్యాశాఖాధికారి నాంపల్లి రాజేశ్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ఎమ్మార్సీల్లో కొందరూ ఉపాధ్యాయుల కారణంగా విద్యాశాఖకు అవినీతి మరకలు అంటడంతో వారిని తొలగించాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. వారి స్థానంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్లతో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు, ఉన్న సిబ్బందితో పనులు చేయించుకోవాలని ఆదేశించిన విషయం తెలిసిందే. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న బోధనేతర సిబ్బందిని ఎమ్మార్సీలకు కేటాయిస్తామని ఇన్‌చార్జి కలెక్టర్ హామీ ఇచ్చిన విషయం విధితమే. దాని ప్రకారం 16 మంది జడ్పీఎస్ఎస్‌లో జూనియర్ అసిస్టెంట్లను(రికార్డ్ అసిస్టెంట్లను) నియమించారు. అయితే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల హాజరు, సెలవులను, ఈఎల్స్‌లను చూసుకొని సంబంధిత ఫైల్‌ను మండల విద్యాశాఖాధికారులకు పంపాలన్నారు. వారు దానిని ప్రాతిపదికగా తీసుకొని డ్రాయింగ్ ఆఫీసర్ హోదాలో ఎంఈవోలు బిల్స్‌ను ఆమోదించి డీఈవోకు పంపుతారని తెలిపారు.

వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన మీదటనే వేతనాల మంజూరు ఒకే అవుతుంది. రాష్ట్రంలోనే మొదటిసారి ఈ వ్యవహారాన్ని జిల్లా నుంచి అమలు చేస్తున్నట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు. ఉపాధ్యాయుల వేతనాల విషయంలో ఎలాంటి తప్పొప్పులు జరిగినా దానికి హెడ్‌మాస్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాబట్టి వారు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని పారదర్శకంగా వేతన బిల్లులను సమర్పించాల్సి ఉంది. ఎంఈవోలు హెడ్‌మాస్టర్ల ఇచ్చిన బిల్లులను ఆన్‌లైన్ ద్వారా డీఈవో కా ర్యాలయానికి సబ్‌మిషన్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ద్వారా ఎమ్మార్సీల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు లేకున్నా నెలాఖరు వరకు ఉపాధ్యాయుల వేతనాల ప్రక్రియ పూర్తవుతుందని విద్యాశాఖాధికారులు భావిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మార్సీల్లో జూనియర్, సీనియర్ అసిస్టెంట్ల నియామకానికి ఇంకా సమయం పడుతుంది కాబట్టి ఈ ప్రక్రియను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. హెడ్‌మాస్టర్లయితే స్థానికంగా పాఠశాలల్లో ఉండి పాఠశాలతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల క్రమశిక్షణ పరిగణలోకి తీసుకొని వేతనాలను ఇవ్వడానికి ముందుకు వస్తారు. తద్వారా విద్యా వ్యవస్థలో అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా ఉంటుంది. ఇప్పటికే పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఎమ్మార్సీలను వదిలి పాఠాలు చెప్పాలని ఆదేశించిన నేపథ్యంలో వారు పునరాగామనం అన్నది ఉండదని స్పష్టమైంది. జిల్లాలో 27 మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు పాఠశాలలకే పరిమితం కానున్నాయి. ఈ ప్రక్రియను ఉపాధ్యాయ సంఘాలు హర్షిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో మధ్యాహ్న భోజనం, ప్రత్యేక తరగతులను పర్యవేక్షణతో పాటు పాఠశాల నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు అదనపు విధులు కాగా ఇప్పుడు వేతనాలు, సెలవులు ఇతర అంశాల పర్యవేక్షణ బాధ్యత అప్పగించడంపై హెడ్మాస్టర్ల సంఘం మాత్రం ఇవ్వవహారంపై జిల్లా పాలన అధికారికి విన్నవించారు. పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల బోధనేతర సిబ్బంది వేతనాల రూపకల్పన ప్రక్రియ జనవరి మాసంలో ప్రారంభం కానుంది. జిల్లాలో ఎమ్మార్సీల్లో బోధనేతర సిబ్బంది నియామకం కోసం డీఈవో కార్యాలయం మొదలుకొని డైట్ కళాశాల, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లోని సిబ్బందిని నియమించే ప్రక్రియ కూడా షురూ కానుంది.

సీనియర్ నేషనల్ కబడ్డీకి రెఫరీగా చంద్రప్రకాశ్



చంద్రప్రకాశ్

ఎల్లమ్మగుట్ట : సీనియర్ జాతీయ స్థాయి కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలకు డి.చంద్రప్రకాశ్ రెఫరీగా నియమితులయ్యారు. జిల్లా కేంద్రానికి చెందిన చంద్రప్రకాశ్ బాల్కొండ మండలం ముప్కాల్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 1 నుంచి 5 వరకు హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ బాలయోగి ఇన్‌డోర్ స్టేడియంలో జరుగనున్న 65వ సీనియర్ నేషనల్ మహిళ, పురుషుల కబడ్డీ చాంపియన్‌షిప్‌లో రెఫరీగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం కార్యదర్శి ఆంద్యాల లింగయ్య, సంఘం బాధ్యులు సాయాగౌడ్, సుబ్బారావు, సురేందర్, శంకర్ తదితరులు అభినందించారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న దృశ్యం

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణంలోని రాకాసీపేట్‌కు చెందిన బాఖర్ హుస్సేన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, పలువురు టీఆర్ఎస్ నాయకులు అందచేశారు. బాఖర్ హుస్సేన్ కుమార్తె ఫలిహానాజ్‌కు అస్వస్థత చేయడంతో శస్త్ర చికిత్సలు చేయించారు. ఇందుకుగాను సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.32వేల చెక్కును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్యే మహ్మద్ షకీల్‌కు సమస్యను విన్నవించడంతో వెంటనే ఆయన స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా సీఎంఆర్ఎఫ్ కింద డబ్బులు మంజూరీ చేయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆబేద్ అహ్మద్ సోఫీ, అబ్దుల్ కరీం, గుమ్మల అశోక్‌రెడ్డి, పాలవార్ సాయినాథ్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహంలో సీసీ కెమెరాల తొలగింపు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ విశ్వవిద్యాలయం బాలికల వసతి గృహం కారిడార్‌కు సమీపంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడాన్ని ఆగ్రహిస్తూ ఆదివారం విద్యార్థినులు టీ యూలో ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. కాగా విద్యార్థినుల విజ్ఞప్తి మేరకు బాలికల వసతి గృహంలో నాలుగు చోట్ల అమర్చిన సీసీ కెమెరాలను తొలగించారు. వైస్ ఛాన్స్‌లర్ సాంబయ్య రిజిస్ట్రార్ శివశంకర్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలను తొలగించారు. ఇక నుంచి హాస్టల్ వార్డెన్‌ను విద్యార్థినులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. సీసీ కెమెరాలను తొలగించడంపై విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ వేడుకల్లో ప్రదర్శన

ఆర్మూర్ టౌన్ : హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వేడుకల్లో ఆర్మూర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వేడుకల్లో శాస్త్రీయ నృత్యాలు, క్లాసికల్ డ్యాన్స్, పోప్ డ్యాన్స్, పంజాబి డ్యాన్స్ ఇతర పోటీలు నిర్వహించారు. 40 మంది విద్యార్థులు చేసిన వివిధ ప్రదర్శనల్లో ఆర్మూర్‌కు చెందిన శికారి తేజశ్రీ, గుజరాతి స్వాతి క్లాసికల్ డ్యాన్స్ చేసి వరుసగా ప్రథమ, ద్వితీయ బెస్ట్ అవార్డులను ప్రొఫెసర్ దొండి రూపేష్ చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ సిటిజన్ కో ఆర్డినేటర్ గుజరాతి నివేదన్, గంగామోహన్, శివదాస్, వికాస్, సాయినంద్, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సిద్దులగుట్టపై ప్రత్యేక పూజలు



మంగిరాములు మహరాజ్‌కు పాదపూజ చేస్తున్న దృశ్యం



సిద్దులగుట్టపై అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని పవిత్ర నవనాథ సిద్దులగుట్టకు సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చా రు. నందిపేట కేదారేశ్వర ఆశ్రమ పీఠాధిపతి మంగిరాములు మహరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంగ్ల తొలి సంవత్సరం కావడంతో గుట్టపైన ఉన్న శివాలయం, రామాలయం, దుర్గామాత ఆలయాల్లో పురోహితులు కుమార్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా భారత్‌గ్యాస్ సుమన్, తిరుమల దంపతులు మంగిరాములు మహరాజ్‌కు పాద పూజ చేశారు. పి ప్రిగల్లీ భజన బృందం వారు పాటలతో ఆకట్టుకున్నారు. అనంతరం మందిర కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మందిర కమిటీ చైర్మన్ ఏ నుగు శేఖర్‌రెడ్డి, పీసీ గంగారెడ్డి, బి. కిషన్, డిఎస్.చక్రవర్తి, బొండ్ల ఆ నంద్, సుధాకర్, సాయిరాజ్, సా యితేజ తదితరులు పాల్గొన్నారు.


నీలకంఠేశ్వరాలయం వద్ద భక్తుల సందడి

నూతన శోభ

భక్తులతో సందడిగా మారిన ఆలయాలు

నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. నిజామాబాద్ నగరంలోని నీలకంఠేశ్వ రాలయం, రామాలయం, శంభునిగుడి, మాధవనగర్ సాయిబాబా మందిరం, బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వ రాలయం, ఆర్మూర్ పట్టణంలోని సిద్ధుల గుట్టకు భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. కొత్త సంవత్స రంలో సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని దేవున్ని వేడుకున్నారు.


నీలకంఠేశ్వ రాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు


నీలకంఠేశ్వరాలయంలో బారులుతీరిన భక్తులు


శివలింగానికి హారతినిస్తున్న అర్చకులు




మాధవనగర్ సాయిబాబా మందిరంలో..


బోధన్ ఏకచక్రేశ్వరాలయంలో..